నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చెయ్యండి

బుధవారం 31-07-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 102 రూ॥ 6.00





# గెలిస్తే కుర్చీ... ఓడితే కుస్తీ!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


- జనాన్ని పట్టించుకోకపోతే ఎవరికైనా ఇదే గతి!
- ఓడిపోవడం తప్పు కాదు...తప్పు తెలుసుకోకపోవడం తప్పు!!
- ప్రజలు ఓడించి తప్పు చేశారని నిందించడం అంతకన్నా తప్పు!
- ప్రజలు నన్నే ఎన్నుకోవాలనుకోవడం మూర్ఖత్వం.
- పార్టీని ఓడించారని అసెంబ్లీకి రాననడం జగన్ పిరికితనానికి నిదర్శనం.
- పారిపోతున్నానని చెప్పడానికి సంకేతం.
- నన్నెందుకు ఓడించారని ఆత్మపరిశీన అవసరం.
- ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు.
- ఎవరిని గెలిపించుకోవాలో నిర్ణయించుకునే నిర్ణేతలు.
- ప్రజలకు ఎంతో చేశామని చెప్పుకోవడం నాయకుల అవివేకం.
- జనం సొమ్ముతో సోకులు చేసుకునే నాయకులు జనాన్ని నిందించడం అహంకారం.
- ఏ నాయకుడు తన సొమ్ము ప్రజలకు పంచడు.
- మెరుగైన పాలన చేశామని నాయకులు అనుకుంటే సరిపోదు.
- ప్రజలను నిందించే అధికారం ఎవరికీ లేదు.
- నాయకులు ప్రజలను నిందించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.
- మళ్ళీ ప్రజల మనసు గెలుచుకునే ప్రయత్నం చేయాలి.
- ప్రజలు మెప్పు పొందే పాలన సాగిస్తామని సాగిలపడాలి.
- ప్రజల మెప్పుకోసం నిరంతరం ప్రయత్నించాలి.

హైదరాబాద్,నేటిధాత్రి:

తనకు ప్రతిపక్ష హెూదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రాను అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు ఎదురౌతున్నాయి. సాక్ష్యాత్తు జగన్ చెల్లెలు షర్మిల అన్న మీద ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఎమ్మెల్యేగా ప్రజలు ఎన్నుకున్న తర్వాత అసెంబ్లీకి రాను అని చెప్పడం దివాళాకోరు తనమంటూ కూడా వ్యాఖ్యానించింది. అసెంబ్లీకి రాను అనుకున్నప్పుడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యమని డిమాండ్ చేసింది. అప్పుడు ఆఫ్రికా అడువులకు వెళ్తాలో, ఆస్ట్రేలియాకు వెళ్తావో ఎవరూ పట్టించుకోరని ఓ ఉచిత సలహా పడేసింది. దాంతో ఏపిలో ఇది ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. నిజానికి ఇలాంటి విమర్శలు తెలుగుదేశం పార్టీ నుంచో, జనసేన, బిజేపిల నుంచో వస్తే అందులో పెద్ద ఆసక్తి వుండకపోయేది. కాని స్వయంగా తన చెల్లెలు షర్మిల చేసిన వ్యాఖ్యల మూలంగా జగన్‌కు సమాధానం చెప్పుకోలేని పరిస్ధితి ఎదురైంది. 2019 ఎన్నికల్లో జగన్‌కు 151 సీట్లిచ్చిన ఏపి ప్రజలు, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కేవలం 23 మంది ఎమ్మెల్యేలనే ఇచ్చారు. అయినా చంద్రబాబు బేషజాలకు వెళ్లలేదు. ప్రజలను నిందించలేదు. జనం తీర్పును తప్పు పట్టలేదు. 23 ఎమ్మెల్యేలతో అసెంబ్లీకి వచ్చారు. ఆ ఎమ్మెల్యేలలో కొంత మంది చేజారినా, వారితో కలిసి జగన్‌కు ఎదుర్కొన్నారు. అసెంబ్లీలో చంద్రబాబు గొంతు నొక్కినా, ఆయన ధైర్యం కోల్పోలేదు. ఆఖరుకు స్కిల్ డెవలప్ మెంటు కేసు పేరుతో 73 వయసులో జైలుకు పంపినా వెరవలేదు. ధైర్యం చెడలేదు. జైలు నుంచి వచ్చిన తర్వాత తన విమర్శలు మరింత పదును పెట్టారు. జగన్ మీద సింహ గర్జన చేశారు. ఓడిస్తానని సవాలు చేశాడు. జనాన్ని చైతన్యం చేశాడు. జనం తన వైపు చూసేలా చేసుకున్నాడు. జగన్ పాలనను చరమగీతం పాడేదాకా విశ్రమించలేదు. ఒక నాయకుడి పట్టుదల అలా వుండాలి. ప్రజా జీవితంలో వ్యక్తిగత ఆలంబనకు చోటు లేదు. నాకు ప్రతిపక్ష హెూదా ఇస్తేనే వస్తాను అనడం వల్ల ప్రజల్లో జగన్ మరింత పలచన కావడమే తప్ప ప్రయోజనం లేదు. ప్రజలే ప్రతిపక్షానికి కూడా పనికి రావని తేల్చేసిన తర్వాత నాకు ప్రతిపక్ష పాత్ర కావాలని కోరుకోవడంలో అర్ధం లేదు.

ప్రజలు ఆదరించి అధికారమిస్తే కుర్చీలో కూర్చుంటా...లేకుంటే ఇంట్లో కూర్చుంటా! అనేది రాజకీయ నాయకులు చెప్పాల్సిన మాట కాదు. అందులోనూ ముఖ్యమంత్రులుగా పనిచేసిన నాయకులకు అసలు తగదు. కోట్లాది మంది ప్రజలు పాలించమని గెలిపించిన తర్వాత ప్రజారంజక పాలన సాగించకపోవడం నాయకుల తప్పు. అంతే కాని తనుకు తాను గొప్పగా పాలించానని భ్రమ పడి,ప్రజలు ఓడించి తప్పు చేశారన్న భావన నాయకులకు రావొద్దు. అది ఎవరూ హర్షించరు. సరిగ్గా ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రతిపక్షపాత్ర పోషిస్తున్న నేతలు వ్యవహార శైలి సరైంది కాదు. కాకపోతే ఇందులో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ వేరు. ఏపి మాజీ ముఖ్యమంత్రి జగన్ వేరు. తెలంగాణ విషయానికి వస్తే కేసిఆర్ రాష్ట్ర సాధన కోసం తన జీవిత కాలం పోరాటం చేశారు. ఉద్యమాలు చేశారు. తెలంగాణ సమాజాన్ని కూడట్టారు. పద్నాలుగేళ్లపాటు సుధీర్ఘమైన పోరాటంచేశారు. తెలంగాణ వచ్చేదాకా తన పంతం వీడలేదు. ఉద్యమాన్ని ఎక్కడా వదిలేయలేదు. కడదాకా కొట్లాడాడు. ప్రాణాలను సైతం ఫణంగా పెట్టేందుకు వెనుకాడలేదు. తర్వాత ముఖ్యమంత్రిగా పదేళ్లపాటు పనిచేశారు. తెలంగాణను ఒక రేవుకు తెచ్చారు. ఎంతో కొంత ఒడ్డున పడేశారు. పదేళ్ల కాలంలో తన శక్తికి మించే పనిచేశారు. వయసు రిత్యా ఆయన ఇప్పుడు ప్రజల్లోకి వెళ్లడం కొంత ఇబ్బందికరమైన పరిస్ధితి. ఉద్యమ సమయంలో ఆయన దూకుడుగా వున్నారు. కాని ఇప్పుడు తన మాటల ద్వారా ప్రజల్ని చైతన్యం చేసే శక్తి యుక్తులున్న నాయకుడు. మరి జగన్మోన్‌రెడ్డిది ఆ పరిస్ధితి కాదు. జగన్ ప్రజల నుంచి వచ్చిన నాయకుడు కాదు. వారసత్వాన్ని పునికి పుచ్చుకొని వచ్చిన నాయకుడు. తన తండ్రికి జరిగిన అన్యాయం మీద ప్రజల సానుభూతితో ప్రజా నాయకుడయ్యారు. అయినా ఆయన ఖాళీగా కూర్చున్నది లేదు. ప్రజల్లో వున్నారు. అయితే కేవలం ఇప్పుడు తన చేష్టల ద్వారా ప్రజల ముందు మరింత పలుచనౌతున్నారు. కేవలం అధికారం కోసమే జగన్ రాజకీయాలను ఎంచుకున్నారన్న భావన ప్రజల్లో నెలకొనేలా చేసుకుంటున్నాడు. వైఎస్. రాజశేఖరరెడ్డి చనిపోయిన తర్వాత జగన్ మీద తెలుగు ప్రజల్లో ఎంత సానుభూతి పెరిగింది. ఆయన నాయకత్వాన్ని ప్రజలు బలపర్చారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఆయన ముఖ్యమంత్రి కావాలని కలలు గన్నాడు. వైఎస్ చనిపోయిన తర్వాత తానే ముఖ్యమంత్రిని కావాలనుకున్నాడు. కాని జరగలేదు. కాంగ్రెస్ మీద కోపం పెంచుకున్నాడు. కాంగ్రెస్ నుంచి బైటకు వచ్చాడు. సొంత కుంపటి పెట్టుకున్నాడు. ఓదార్పు యాత్రతో ప్రజల్లోకి వెళ్లాడు. అది కేవలం తన నాయకత్వాన్ని పదిలం చేసుకునేందుకు, బలం పెంచుకునేందుకు మాత్రం చేసిందే కాని, దాని వల్ల ప్రజలకు ఒనగూరిందేమీ లేదు. అయినా ప్రజలు సానుభూతిని చూపించారు. ఆయన వెంట ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల చేత రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాడు. 17 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే అందులో 15 మంది గెలిచారు.

సీమాంధ్ర నుంచి జగన్‌కోసం మంత్రి పదవి వదులుకున్న పిల్లి సుభాష్ చంద్రబోస్ ఓడిపోయారు. తెలంగాణ నుంచి మంత్రి పదవికి రాజీనామా చేసి, జగన్ వైపు నిలుచుకున్న ప్రస్తుత మంత్రి కొండా సురేఖ ఓడిపోయారు. కాని జగన్ ప్రభావం మాత్రం ఉమ్మడి రాష్ట్రంలో పెరిగింది. రాష్ట్ర విభజనతో జగన్‌కు ఏపిలో బలమైన నాయకుడిగా గుర్తించినా, పాలించేంత నాయకుడిగా ప్రజలు కోరుకోలేదు. 60 సీట్లిచ్చిన ప్రతిపక్ష పాత్రలో కూర్చోబెట్టారు. దాంతో ప్రజల్లోకి వెళ్లారు. నవరత్నాలు బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. పాదయాత్ర చేపట్టి ప్రజలకు చేరువయ్యాడు. కనీవినీ ఎరుగని రీతిలో 151 సీట్లిచ్చి ముఖ్యమంత్రిని చేశారు. అంత పెద్ద మెజార్టీ ఇచ్చి ప్రజలు పాలించమని అవకాశమిస్తే తెలుగుదేశం నాయకుల మీద కక్ష తీర్చుకునేందుకు అధికారం పరిమితం చేసుకున్నాడు. ప్రజలకు తాయిలాలిస్తున్నాను..వాళ్లు ఓడించరన్న భ్రమలో పగటి నిద్రలు తీశాడు. జగన్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కరోనా కాలం వచ్చిపడింది. అలా రెండేళ్ల పుణ్యకాలం కరిగిపోయింది. ఆ తర్వాతనైనా జగన్ జనంలోకి రావడం మానేశారు. కనీసం సెక్రెటరియేట్ వెళ్లకుండా ఇంట్లో నుంచే పరిపాలన సాగించాడు. నాయకులు అందుబాటులో లేడు. ప్రజలకు ముఖం చూపించలేదు. దాంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేక వచ్చింది. కాని దాన్ని జగన్ గుర్తించలేదు. తెలుగుదేశం పార్టీ పెరుగుతుందని అంచనా వేయలేదు. జనసేన పుంజుకుంటుందని ఊహించలేదు. కేవలం తన నవరత్నాలే కాపాడుతాయనుకున్నాడు. అవే పథకాలు నిండా ముంచుతాయని కలలో కూడా కలగనలేదు. జగన్ ఇచ్చిన హామీలనే కాపీ కొట్టి చంద్రబాబు, వాటికి మరింత అదనంగా సొమ్ముచేర్చి ప్రచారం చేశారు. విజయం సాదించారు. తెలంగాణలో ఏపికన్నా ఆరు నెలలు ముందే ఎన్నికలు జరిగాయి. తెలంగాణలో గతంలో కేసిఆర్ ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ మరింత జోడించింది. రైతు బంధు లాంటి వాటికి మరింత సొమ్ము జోడిస్తామని చెప్పింది. కాంగ్రెస్ విజయం సాధించింది. సరిగ్గా అదే ఫార్ములాను ఏపిలో ఎన్డీయే కూటమి అనుసరించింది. అప్పుడైనా జగన్ తేరుకోవాల్సి వుండే. కాని మేలుకోలేదు. ఒటమి జరిగిపోయింది. ఇప్పుడు చింతించాల్సిన సమయంకాదు. ప్రజలను నిందించాల్సిన సందర్భం అంతకన్నా కాదు. తనకు ప్రతిపక్ష హెూదా అడిగేందుకు హక్కు లేదు. పొత్తులో భాగంగా గెలిచిన జనసేనుకు మించిన సీట్లు కూడా రాలేదు. అందులో సగం సీట్లు వచ్చిన జగన్ ప్రతిపక్ష నాయకుడి హెూదా అడగడం అంటే పదవిని యాచించడమే అవుతుంది. ఎవరికీ తలవంచను. మాట తప్పను...మడమ తిప్పను గొప్పలు చెప్పుకుంటే సరిపోదు. ముఖ్యమంత్రి హెూదా పోయిన తర్వాత మళ్లీ ఆ హెూదా కోసం ప్రయత్నం మొదలు పెట్టాలే గాని, ప్రతిపక్ష హెూదా కోసం పాకులాడడం అంటే తనను తాను తగ్గించుకోవడమే అవుతుంది. తనకు ప్రతిపక్ష హెూదానే పెద్దది అని అంగీకరించినట్లోవుంది. ఇంత చిన్న లాజిక్ జగన్ ఎలా మర్చిపోయాడో అర్ధం కానిది.


20 YEARS ANNIVERSARY
నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

Scan QR to hear and read this news in our Netidhatri

Wednesday 31-7-2024 Pages :10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 101 Rs 6.00








Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888





# Centre Failures Turns Favour To Congress

- High taxes imposed by Centre caused to turn tide towards Congress
- Congress now gradually regaining its strength
- Entire country Congress wave is gaining movement
- Especially in North India this trend is more
- Growing negative wave towards BJP
- BJP is not doing what it said
- Now people raising questions against BJP
- There are serious discussions on Central Budget
- Even economists also expressing their surprise
- Criticisms that Centre's aim is to collect more taxes from the people
- Centre imposing heavy burden on people
- The life of middle class is being turned into miserable
- Country wide this opinion continue to prevail
- The attitude of BJP is only responsible for this trend

HYDERABAD,NETIDHATHRI: Till attain power politicians used to request the people to give them one chance. To gain the favour of people they continue their agitations on the issues and even not hesitate to go to jail. BJP is not exception for this. Once it had only two seats in Loksabha. To gain strength in Loksabha it organised number of agitations for years together. Finally after forty years of persistent struggle it succeeded in gaining power in the Centre. Now there prevailing question among people that even after giving power successively what the centre is doing in favour of people? Is really BJP leaders are doing what they promised or what they said? This is the thinking now started among the people of the country. Where the slogan of getting 400 seats got failure is the issue that require deep analysis. Some BJP leaders are cautioning about this only. Even now the top leadership of the party is not showing any interest to take actions to set right the faults and make recover the party. A small crack may cause to sink a large ship. This fact is now surely applicable to BJP. Once there were tens of strong leaders in the party to talk about. As party is growing such leaders' number also grown simultaneously. Now party gained sufficient strength to continue in the power. Unfortunately those who considered as strong leaders now remain in silent might because of satisfaction with the posts attained. Since a decade BJP remain in power with the cherishma of Narendra Modi. When he was Chief Minister of Gujarat, the state had shown unprecedented growth in all sectors. This caused to give birth to the slogan 'Gujarat model'. The wide spread propaganda on Gujarat development of course it is true, gave much popularity to Naradra Modi and people of this country gave power to BJP in expectation of Gujarat model development. Since then Modi factor remains only main cause for the successive victories of the party, now no other leader even though once considered as strong personalities has taking chance to express their opinion. Such a strong Modi now remain centre in controversies is the key point to note.


On 26th, January 2001 when country was busy in Republic Day Celebrations, Gujarat faced terrible earthquake that caused to number of causalities. This incident had shaken the country. Gujarat is one among the places where earthquake incidents are frequent. When this earthquake occurred, then Chief Minister of the state was Kushubhai Patel. Then Centre was fell in utter confusion and finally decided to change the Chief Minister and give power to a strong one who can tackle the situation and help to restore normal conditions in Gujarat. For this purpose then central leadership, selected Narendra Modi and made him Chief Minister of the state. Then NDA government which is in power in Centre extended full support to Narendra Modi. At the same time Modi also put his all efforts for the development of the state and became success. At first he worked hard relentlessly to bring normalcy in Gujarat. Really speaking the credit for the development of this state goes to Narendra Modi. Even Congress which came into power in 2004 also continued its assistance to the earthquake hit state. This has always remained by Congress leaders. 'We had important role in regaining the normalcy in Gujarat' Congress leaders used to say. There may be reality in their telling. The full scale support extended by then UPA government under the leadership of Congress also caused for early recovery of Gujarat. At the same time being Chief Minister of the State within a short period he succeeded in gain recovery of Gujarat. Not only had that he also successfully kept the state as role model by reshaping it. This success made entire country to look towards Gujarat and crave for the leadership of Narendra Modi for the country. Country never bothered about other senior leaders in BJP except Narendra Modi. When contested for Prime Ministr for the country, entire people gave heartfelt welcome to him and in 2014 elections gave votes in favour of BJP. Entire people kept total confidence on him to make the country number one in all sectors. Especially Hindu society looked at him as icon. The UPA government that ruled the country in between 2004-2014 faced strong criticisms on its policies implemented. 2G-Spectrum like scams engulfed the government. Coal Scam also defamed the government. Then state minister of coal Dasari Narayana Rao also faced criticisms in this scam. The campaign against Congress reached to a level that it is nothing but a party of scams.

In 2014 elections BJP won 272 seats in loksabha and NDA alliance again came to power in centre. Narendera Modi became Prime Minister. In second time during 2019 elections BJP won 353 seats and became powerful one. In 2024 elections even it gain the power, its graph fallen when compare to previous. The Congress which was unable to gain the status of opposition leader in two tenures now got that chance. We can say that the downfall of BJP started now. In Loksabha, Modi just by telling short stories showing Rahul as student of 10th class who is unable to gain sufficient marks is not enough to convince people. When all the people have eagerly been looking towards the budget to be introduced by Government, now fell in deep disappointment after looking at it. Especially poor and middle class greatly disappointed with this budget. With this the trend now gradually moves towards Congress. Till now country people continue to bear the BJP government. Even though they gave power to it, they also voted in favour of strong opposition. This is a caution given by the people to BJP, expressing their discontent. Even though it appears no change in the attitude of BJP top leadership, the other leaders in the party are not in a position to question Narendra Modi. Now they are unable to speak about the downfall of the prestige of the party. The growing prices and the committing mistakes definitely causes for the down fall of the party. In recent elections BJP went into elections against its ideology and constantly making criticisms against the Congress. This attitude not only turned against the party but also increased favourability towards Congress. If BJP really has love and affection on poor and middle class it never impose tax burden on people. From water to medicines it increased taxes in abnormal manner. The budget survey clearly exposed the intention of the Government towards the business with China. Since coming to power BJP used to show China as devil and followed anti policies against it. But this budget survey showed the government love towards China in continuing the business. With this media reacted strongly against the Government. BJP real intention is to get votes from people not for the sake of the country. This report will create loss of hope among people against the government.

నిర్భయమైన వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం
నేటిధాత్రి ®
TELUGU DAILY





బుధవారం 31-07-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 102 రూ॥ 6.00



## తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్

హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ మదన్ బీ లోకూర్ నియామకం

10 లో



## తెలంగాణ గవర్నర్‌గా నేడు జిష్ణుదేవ్ వర్మ ప్రమాణస్వీకారం

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ గర్నవర్‌గా నియామకమైన జిష్ణుదేవ్ వర్మ బుధవారం పదవీ ప్రమాణస్వీకారం చేయనున్నారు.

10 లో



## బీఆర్ఎస్ హయాంలో ఎస్టీలకు దక్కని న్యాయం

- తన తండ్రి పోడు రైతు కావడంతో చట్టబద్ధంగా భూ పట్టా
- అసెంబ్లీలో విమర్శలకు సీతక్క ఘాటు సమాధానం

10 లో



## మేం తప్పకుండా సహకరిస్తాం

వచ్చే సెషన్ 20 రోజులు నిర్వహించాలి : కేటీఆర్

హైదరాబాద్ ,నేటిధాత్రి:
సోమవారం ఉదయం 10 గంటలకు శాసనసభ ప్రారంభం కాగా, మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు

10 లో



## మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఫైర్

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా ఎన్నో కార్యక్రమాలు

10 లో





# రైతుల ప్రయోజనాలే ముఖ్యం

ఒకే పంటకాలంలో రూ.2 లక్షల మేర రుణమాఫీ చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్

- తెలంగాణ రైతులకు తీపి కబురు
- రెండో విడత రుణమాఫీ ప్రారంభం
- లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్
- అర్హులకు లక్షన్నర రుణమాఫీ కింద నిధులు విడుదల
- 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల
- రైతుల ప్రయోజనమే మా ప్రాధాన్యం అన్న సీఎం రేవంత్







హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. రైతు ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమని, అందుకనే రుణమాఫీ చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ సంస్థల అధిపతులు బ్యాంకులను మోసం చేస్తున్నారన్న ఆయన.. గత పదేళ్లలో కార్పొరేట్ కంపెనీలు రూ.14 లక్షల కోట్లు ఎగవేశాయని చెప్పారు. కానీ, సాగుకోసం బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులు తిరిగి కట్టలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల రుణాలను మాఫీ చేస్తోందని చెప్పారు. రెండో విడత పంట రుణాల మాఫీ నిధుల విడుదల సందర్భంగా శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రెండో విడత రైతు రుణమాఫీ నిధులు విడుదల చేశారు. ఇప్పటికే రూ.లక్ష ఉన్నవారికి రుణమాఫీ పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల చేశారు. మూడో విడత కింద 17, 75, 235 మంది రైతులకు రూ.12,224.98కోట్లు విడుదల చేశారు. రాజకీయ ప్రయోజనం కాదు... రైతు ప్రయోజనం ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు సంతోషంగా ఉండాలని 6మే 2022న వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించామని.. గత ప్రభుత్వం 60నెలలు నాలుగు విడతల్లో రూ.లక్ష రుణమాఫీ కూడా పూర్తిచేయలేకపోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రూ.25వేల కోట్లు కూడా రుణమాఫీ చేయలేకపోయిందన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ ప్రభుత్వం ఎలా రుణమాఫీ చేస్తుందని కొందరు మాట్లాడారని.. ఎట్టి పరిస్థితుల్లో రుణమాఫీ చేయాల్సిందేనని ప్రణాళికలు రచించాం.. నిధులు సేకరించామని తెలిపారు నిధుల సమీకరణ చేసి ఇవాళ రెండో విడతలో రూ.6,198కోట్లు ఆరున్నర లక్షల మందికి మేలు జరిగేలా చేస్తున్నామని.. ఇది మా చిత్తశుద్ధి, ఇది మా నిబద్ధత అని ప్రకటించారు. నెహ్రూ ఆనాడు హరిత విప్లవం తీసుకు వచ్చారని.. జై జవాన్, జై కిసాన్ నినాదంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లిందని రేవంత్ తెలిపారు. పేద రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు ఇందిరమ్మ బ్యాంకుల జాతీయకరణ చేశారని.. సోనియమ్మ నేతృత్వంలో ఆనాడు ఆహార భద్రత చట్టం తీసుకువచ్చారని తెలిపారు. ఆనాడు రూ.72వేల కోట్లు రుణాలు మాఫీ చేసి దేశంలో రైతులను ఆదుకుంది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. అప్పుడు .. ఇప్పుడు ఎప్పుడూ కాంగ్రెస్ రైతు పక్షపాతేనన్నారు. నెల తిరిగేలోగా 1.5లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి మా చిత్తశుద్ధి నిరూపించుకున్నామని.. అగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేసి రైతులను రుణ విముక్తులను చేస్తామన్నారు. జూలై, ఆగస్టు నెలలు చరిత్రలో లిఖించదగ్గ నెలలు. దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రికార్డు సృష్టించిందన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని.. గత బీఆరెస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ఆరునెలల్లో ఆర్థిక మంత్రి రూ.43 వేల కోట్లు వడ్డీ చెల్లించారని ఆరోపించారు. 12 రోజుల్లోనే రుణమాఫీకి 12వేల కోట్లు సేకరించిన ఆర్థిక మంత్రి, వారి సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసేందుకు అసెంబ్లీలోనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతులు, పంట పొలాలు, పంటలకు సంబంధించిన అంశాలతో ఆకర్షణీయం గా ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి కార్యక్రమం పూర్తి చేశారు. గతంలో అనేక మంది రైతులు సొంత పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయారు. ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోకూడదనేదే మా విధానం. అందుకే ఇవాళ రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేశాం. రాష్ట్రంలోని రైతులందరి ఇళ్లల్లో ఇవాళ పండుగ రోజు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశాం. రెండో విడతగా రూ.6,190 కోట్లు మాఫీ చేశాం.' అన్నారు. రుణమాఫీ కింద సుమారు 6.4 లక్షల మంది రైతుల ఖాతాల్లో రెండో విడతగా రూ.6,190 కోట్లు జమ చేసింది. తొలి విడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు 17.75 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరింది. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ.12,225 కోట్లు జమ చేశారు. గత ప్రభుత్వంలో పూర్తిగా మూలనపడ్డ పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన మంత్రి... ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామన్నారు. ఒకే పంటకాలంలో రూ.2 లక్షల మేర రుణమాఫీ చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. ఆయిల్‌పామ్ సరఫరాలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం. ఆగస్టులో రూ.2 లక్షల్లోపు ఉన్న రుణమాఫీని కూడా అమలు చేస్తాం. పంటలబీమా ద్వారా రైతులకు అండగా ఉంటాం. త్వరలోనే గతంలో కంటే భిన్నంగా రైతుభరోసా విధివిధానాలు రూపొందిస్తాం. ఐదేళ్లలో 5 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ వేయాలని కోరుతున్నాం. అనేక రాష్ట్రాలకు పామాయిల్ సరఫరా చేసే స్థాయికి మనం చేరాలి. రైతేరాజు అనే నినాదానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన అర్థం చెబుతోందని తుమ్మల అన్నారు. రాహుల్ గాంధీ హామీలు ఇచ్చినప్పుడు అందరూ అనుమానాలు వ్యక్తం చేశారని, వారి అనుమానాలను పటాపంచలు చేస్తూ రుణమాఫీ చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతుల మేలుకోరే రుణమాఫీపై శరవేగంగా నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా రెండో విడతగా రుణమాఫీ పొందిన లబ్దిదారులకు ఆయన అభినందనలు తెలిపారు.

# తెలంగాణ రాజకీయాల్లో సంచలనం

## రేవంత్‌కు రివర్స్ షాక్..! వారంతా మళ్లీ బీఆర్ఎస్‌లోకి..?

- తిరిగి సొంతగూటికి గద్వాలఎమ్మెల్యే
- అదేబాటలో తెల్లం వెంకట్రావ్ ఉన్నట్లు ప్రచారం



హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణలో రాజకీయాలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. సహజంగానే విపక్ష పార్టీ నుంచి అధికార పార్టీలోకి ఎమ్మెల్యేలు, ఎంపీలు జంప్ అవుతుంటారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత నుంచి ఇప్పటి వరకూ అలాగే జరిగింది. కానీ, ఇప్పుడు సీన్ రివర్స్ అవుతోంది. బీఆర్ఎస్ ఖాళీ అవుతుందంటూ ఇప్పటివరకు కాంగ్రెస్ నేతలు చేసిన ప్రకటనలకు విరుద్ధంగా పరిస్థితులు ఉన్నాయి. అవును.. బీఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలంతా ఇప్పుడు మళ్లీ సొంతగూటి వైపు చూస్తున్నారట. ఇప్పటికే గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి.. కాంగ్రెస్ వొద్దు బీఆర్ఎస్‌లోనే ఉంటానంటూ రిటర్న్ అయ్యారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన.. ఇప్పుడు మనసు మార్చుకుని సొంత పార్టీలోకి వచ్చేశారు. మంగళవారం నాడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన ఆయన.. తాను మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. అయితే, కృష్ణమోహన్ ఘర్‌వాపసీతో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగలగా.. బీఆర్ఎస్‌లో జోష్ పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటి వరకు పార్టీని వీడి వెళ్లిన మిగతా ఎమ్మెల్యేలను సైతం తిరిగి రిప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేసింది బీఆర్ఎస్ అధిష్టానం. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ సైతం మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇవాళ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని తెల్లం వెంకట్రావ్ కలిశారు. అనంతరం కేటీఆర్‌తో భేటీ అయ్యారు. ఇవాళో రేపో ఆయన కూడా బీఆర్ఎస్‌లోకి పునరాగమనం చేస్తారని గట్టి ప్రచారమే నడుస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 39 స్థానాల్లో మాత్రమే గెలుపొంది.. రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయింది. దీంతో ఆ పార్టీ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు వరుసగా బీఆర్ఎస్‌ను వీడటం మొదలుపెట్టారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. దాదాపు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరే కాదు.. ఇంకో పది మందికి పైగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారని, బీఆర్ఎస్‌కు విపక్ష హోదా ఉండని కాంగ్రెస్ నేతలు గట్టి ప్రకటనలే చేశారు. ఆషాఢమాం అయిపోయిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలోనే చాలా మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకుంటారని హస్తం పార్టీ నేతలు జోరుగా ప్రచారం చేశారు. ప్రకటనల పరంపర ఇంకా కొనసాగుతూనే ఉంది. అయితే, ఇక్కడే చిన్న ట్విస్ట్ చోటు చేసుకుంది. ఓవైపు చేరికలుంటాయని భావించిన కాంగ్రెస్‌కు.. ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి రూపంలో రివర్స్ షాక్ తగిలింది. కాంగ్రెస్ వద్దు బీఆర్ఎస్ కావాలి అంటూ రిటర్న్ అయ్యారు. ఈయనొక్కరే కాదు.. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మరికొందరు ఎమ్మెల్యేలు సైతం తిరిగి సొంత గూటికి చేరుతారని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ పునరాగమనం దాదాపు ఫిక్స్ అవగా.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కూడా తిరిగి బీఆర్ఎస్‌లో చేరుతారని గులాబీ పార్టీ అగ్రనేతలు చెబుతున్నారు. తెలంగాణలో ప్రస్తుతానికైతే ఎమ్మెల్యేల ఫార్వర్డ్, రివర్స్ జంపింగ్ గేమ్స్ నడుస్తున్నాయి. కాంగ్రెస్ నేతలైతే పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇందుకు ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యిందని చెబుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ మాత్రం ఘర్ వాపసీ కార్యక్రమం చేపట్టింది. తమ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వాళ్లు తిరిగి వస్తారని, వారితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం తమ పార్టీలోకి వస్తారని గులాబీ పార్టీ పెద్దలు ప్రకటిస్తున్నారు. మరి రానున్న రోజుల్లో ఘర్ వాపసీ ఊపందుకుంటుందా? లేక కాంగ్రెస్ చెప్పినట్లు ఉన్నోళ్లను సైతం లాగేసుకుంటుందా? అనేది తెలియాలంటే వేచి చూడాల్సిందే.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
31-07-2024 బుధవారం



# విద్యా వాలంటీర్లను వెంటనే నియమించాలి

## తపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి



**వనపర్తి, నేటిధాత్రి :**
ఉపాధ్యాయుల ప్రమోషన్ల తర్వాత మిగిలిన ఖాళీలలతోపాటు బదిలీ అయి రిలీవ్ కానీ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను రిలీవ్ చేసి వారి స్థానంలో మరియు అవసరమున్న చోట కూడా విద్యా వాలంటీర్లను తక్షణమే నియమించాలని తపస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి జిల్లా మీడియా కన్వీనర్ శశివర్ధన్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లను సవరించి పెంచాలి

## డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి :**
కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లను సవరించి ఎస్సీ, ఎస్టీ ల జనాభా దామాషా ప్రకారం దళిత, గిరిజనులకు బడ్జెట్ లో పెంచాలని దళిత బహుజన ఫ్రంట్ డి బి ఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ అన్నారు. సామాజిక న్యాయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులే నిదర్శనమని శంకర్ అరోపించారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లను సవరించి ఎస్సీ, ఎస్టీల జనాభా దామషా ప్రకారం బడ్జెట్‌ను పెంచాలని డిమాండ్ చేస్తూ హన్మకొండ రాంనగర్‌లోని సుందరయ్య భవన్ లో డిబిఎఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, డిహెచ్ పియస్ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్ ల అధ్యక్ష వర్గంగా సంయుక్తంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ దేశంలో 20 శాతం వున్న దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించలేదు. కోతల నిధులతో సంపూర్ణ సామాజిక న్యాయం సాధిస్తామని ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో సెలవిచ్చారన్నారు. రాష్ట్రంలో సైతం 18 శాతం ఎస్సీ జనాభా వుందని ఎన్నికల మ్యానిపెస్టోలో పొందుపరిచి బడ్జెట్ కేటాయిపులు మాత్రం 15 శాతం జనాభా ప్రతిపాదికనే కెటాయించి బిజెపి కేంద్ర ప్రభుత్వం బాటలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నడిచిందని అరోపించారు. కేంద్ర బడ్జెట్ లో గిరిజనుల బడ్జెట్ అంకెల గారడిగి మారిందన్నారు. గత సంవత్సరం సవరించిన బడ్జెట్‌లో 12461 కోట్లు కేటాయించి ఈ ఆర్థిక సంవత్సరం కేవలం 539 కోట్లు స్వల్పంగా పెంచి 13000 కోట్లు కేటాయించారన్నారు. కేంద్రం లో మొత్తం బడ్జెట్ 48.20 లక్షల బడ్జెట్ లో ఎస్సీ సబ్ ప్లాన్‌కు ఎస్సీల జనాభా 20 శాతం దామాషా ప్రకారం కేటాయించకుండా కేవలం 16శాతం ప165492.72 లక్షల కోట్లు కేటాయించి కేంద్ర ప్రభుత్వం దళితులకు అన్యాయం చెసిందన్నారు. ఇక రాష్ట్రంలో ఇక రాష్ట్ర బడ్జెట్ ను పరిశీలిస్తే ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధికి 1803 కోట్ల నిధులకు కోత కొసి కేవలం 50,180,13 కోట్లు కేటాయించిందన్నారు. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి కి గత ప్రభుత్వం 36750 కోట్లు కేటాయించి కేవలం 14649 కోట్ల నిధులను మాత్రమే ఖర్చు చెసిందన్నారు. 2024-25 బడ్జెట్ లో ఎస్సీ అభివృద్ధి నిధి కి 33,124.04 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ 2,91,159 కోట్లు కాగా పెరిగిన దళితుల జనాభా 18 శాతం దామాషా ప్రకారం 52,409కోట్లను కేటాయించకుండా కేవలం33,124 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించకుండా ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టాన్ని ఉల్లంఘించిందన్నారు. గత ప్రభుత్వం అమలు చెసిన దళిత కుటుంబానికి దళిత బంధు పథకం స్థానం లో 12 లక్షకు పెంచి అంబేద్కర్ ఆభయ హస్తం పథకం అమలు చేస్తామని చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ లో ప్రకటించింది,కాని బడ్జెట్ పత్రంలో మాత్రం తెలంగాణ దళిత బంధు పథకానికి రెండు వేల కోట్లు కేటాయించడం చూస్తే గత బడ్జెట్ ను కాపి పెస్ట్ చెసిందనడానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో 18 లక్షల కుటుంబాలకు కేవలం రెండు వేల కోట్లు కేటాయించినది అంటే ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం 1666 కుటుంబాలకు మాత్రమే దళిత బంధు కాదు అంబేద్కర్ ఆభయ హస్తం పథకం అందనుందన్నారు. కాని ఇప్పటి వరకు పథకం అమలుకు మార్గదర్శకాలు విడుదలలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇక పథకం అమలు ప్రారంభానికి ఇంక ఎన్ని నెలలు ఎదురు చూడాలనొని అవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విద్యానిధి కి గిరిజనులకు 38 కోట్లు దళితులకు కేటాయించిన 500ల కోట్లు విద్యార్థుల బకాయిలకే సరిపొవన్నారు.విద్యకు 15 శాతం నిధులు పెంచుతామని ఎన్నికల హామీని తుంగలో తోక్కి కేవలం 7.3 శాతమే నిధులను మాత్రమే కేటాయించిందన్నారు. మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూళ్ళ ఏర్పాటు చెస్తామనె హామీని పక్కన పెట్టి సంక్షేమ హాస్టళ్ళ సమీకృత హస్టల్ గా మారస్తామని రెండువేల కొట్లు మాత్రమే కేటాయించిందన్నారు.

రాష్ట్రంలో దళితుల పై పెరుగుతున్న దాడుల నివారణకు ఎలాంటి చర్యలకు హామీ ఇవ్వలేదన్నారు. ప్రస్తుత బడ్జెట్ లో కేటాయించిన 244 కోట్లు బాధితులకు చెల్లించాల్సిన నష్టపరిహారం పాత బకాయిలకె సరిపొవన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా పథకాన్ని అమలు చెస్తామని ఎన్నికల లో చెప్పి బడ్జెట్‌లో కౌలు రైతు అనే మాటను నిషేధించి కెసిఆర్ బాటలో నడిచి 22 లక్షల కౌలు రైతులను దగా చెసిందన్నారు. గుడ్డిలో మెల్ల అన్న చందంగా రైతు కూలీలకు ఏడాదికి 12 వేల ఆర్థిక సహాయం పథకానికి సైతం కేవలం 1200 కోట్ల ను మాత్రమే కేటాయించినదన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కింద 55 లక్షల కూలీ కుటుంబాలు వుండగా కేవలం పది లక్షల కుటుంబాలకె ఈ పథకం కింద సహాయం అందుతదాన్నారు. ఇక ఇందిరమ్మ ఇండ్ల పథకానికి 7,740 కోట్లు మాత్రమే కేటాయించి, నియోజకవర్గానికి 3500,రాష్ట్రంలో 4.50 లక్షల ఇండ్లను నిర్మించనున్నదని, పేదల ఇంటికి 5 లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు ఆరు లక్షల సహాయం ప్రకటించింది, కాని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి ఇంటి నిర్మాణానికి పది లక్షలు చెల్లిస్తేనే పేదల స్వంత ఇంటి కళ నేరవెరనున్నదన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని 5 లక్షల నుండి పది లక్షలకు పెంచిన ప్రభుత్వం బడ్జెట్‌లో మాత్రం అరకొర నిధులనే కేటాయించిందన్నారు. గత సంవత్సరం 1,101 కోట్లు కేటాయించి 850 కోట్లు ఖర్చయ్యాయ్యాని, ప్రస్తుత బడ్జె ట్ లో 1,065 కోట్లు మాత్రమే ఆరోగ్య శ్రీ కి కేటాయించిందన్నారు. ఇక రాష్ట్రం లో వున్న గిరిజనుల జనాభా దామాషా ప్రకారం 22 వేల కోట్ల నిధులు కేటాయించకుండా కేవలం 17,056 కోట్ల ను ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. అంబేద్కర్ ఆభయ హస్తం పథకాన్ని సైతం గిరిజనులకు అమలు చెస్తామని చెప్పి బడ్జెట్‌లో అ ఊసెలేదన్నారు. చేవేళ్ళ ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో హామి ఇచ్చిన పథకాలకు సంపూర్ణ నిధులను కేటాయించకుండా తాను ఇచ్చిన హామీ లను కాంగ్రెస్ విస్మరించిందని చెప్పక తప్పదని వాపోయారు.

ఈ కార్యక్రమంలో వికెసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా"జిలకర శ్రీనివాస్, పియం సి రాష్ట్ర కన్వీనర్ ఎస్. శివలింగం, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సంపత్, డిఎచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహార్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావ్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య, డిబిఎఫ్ రాష్ట్ర నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి మేకల అనిత, డిహెచ్ పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంఘి ఎలేందర్, కార్యదర్శి రొంటాల దేవా, కెవిపిఎస్ జిల్లా ఉపాద్యాక్షులు దూడపాక రాజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం ఆశోక్, జిల్లా నాయకులు చందర్, సిరిమల్ల సుభద్ర, కనకం కావ్య, రత్నం, స్వామి, కమాలకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటిధాత్రి వరుస కథనాలతో కదిలిన రెవెన్యూ అధికారులు

- కలెక్టర్ ఆదేశాలతో 121 సర్వే నంబర్ దళిత ప్రజా సంఘాల నాయకులతో చర్చలు
- సర్వే నంబర్ 121 ప్రభుత్వ ఎంఆర్ఓ కు వినతిపత్రం.
- సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో..
- దళిత ప్రజా సంఘాల జేఏసీ నాయకులు ప్రణయ్ దీప్, వీర ప్రకాష్.




**నర్సంపేట, నేటిధాత్రి:**
నర్సంపేట పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డు 365 జాతీయ రహదారి పక్కన గల సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని నేటిధాత్రి ప్రచురించిన వరుస కథనాలకు జిల్లా కలెక్టర్ స్పందించి స్థానిక ఆర్డీఓ, ఎమ్మార్వోకు జారీ చేయడంతో అలాగే దళిత ప్రజాసంఘాల పోరాటంతో రెవెన్యూ అధికారులు భూమి సర్వే చేసేందుకు ముందుకు కదిలారు. ఈ సందర్భంగా దళిత నాయకులతో స్థానిక ఎమ్మార్వో చర్చలకు పిలిచారు. కబ్జాకు గురైన ప్రభుత్వ సంపద నర్సంపేట పట్టణంలోని సర్వే నెంబర్ 121 భూమిని కాపాడాలని కోరుతూ దళితరత్న,దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్,మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి ప్రణయ్ దీప్,దళిత ప్రజా సంఘాల జేఏసీ కోకన్వీనర్ గుంటివీర ప్రకాష్ ఆధ్వర్యంలో మంగళవారం నర్సంపేట ఎమ్మార్వోకు దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మార్వోతో చర్చలు జరిపిన దళిత నాయకులు సర్వేనెంబర్ 121కు సంబంధించిన పూర్తి వివరాలు అందజేశారు. పూర్తి స్థాయిలో విషయాలు పరిశీలించిన ఎమ్మార్వో సర్వే నెంబర్ 121 లోకి ప్రైవేటు వ్యక్తులు ఎవరు వచ్చినా ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు ఉంటాయని హామీ ఇచ్చినట్లు తెలిపారు. భూమి కబ్జా పట్ల ఆర్డీవో, కలెక్టర్ దృష్టిలో ఉన్నందున త్వరలో ఏడితో మాట్లాడి హద్దులు నిర్ణయిస్తామని హామీ ఇచ్చారన్నారు.





ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కొందరు ప్రైవేటు వ్యక్తులు 129 సర్వే నెంబర్ భూమిలో కట్టడాలకు పరిమిషన్ తీసుకొచ్చి 121 సర్వేనెంబర్ భూమిని చూపిస్తున్నారని ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లగా ప్రభుత్వ పరంగా ఎలాంటి పొరపాటు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. 2010 నుండి 2024 వరకు సర్వే నంబర్ 121 ప్రభుత్వ భూమిపై దళిత సంఘాల నాయకులు చేసిన పోరాటాన్ని ఎమ్మార్వోకు వివరించినట్లు పేర్కొన్నారు. పట్టణంలోని కొందరు ప్రైవేట్ వ్యక్తులు దళిత సంఘాల నాయకుల మధ్యన విభేదాలు సృష్టిస్తూ భూ పోరాటాన్ని నీరు కార్చడానికి చూస్తున్నారని దళిత ప్రజాసంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆగారపు స్వామి,మాదాసి రవి, ఇమ్మడి లల్లి,ఇసాక్, కుమ్మరి కుంట్ల శ్రీకాంత్, సిద్దు,తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా నిర్మూలన కోసం అవగాహన సదస్సు

## ప్రజలు గుడుంబానిర్మూలన కోసం సహకరించాలి : ఏసీపీ కిషోర్ కుమార్




**శాయంపేట, నేటిధాత్రి:**
హనుమకొండ జిల్లాశాయంపేట మండలం రైతు వేదికలో గుడుంబా నిర్మూలన కోసం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఏసిపి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు గుడుంబా నిర్మూలన అవగాహన సదస్సును లో ముఖ్యంగా గుడుంబా రవాణా పాల్పడితే వారిపై పీడియాక్టులు బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నాం. ప్రజలకు సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలి.ప్రజలకు సమాచారం తెలిస్తే గుడుంబా నిర్మూలన కోసం పోలీసులు దృష్టి సాదించారు గుడుంబా తయారు చేస్తే కేసులు నమోదు చేస్తున్నాం గ్రామంలో గుడుంబా వల్ల జరిగిన నష్టాలను అవగాహన కల్పించడం జరిగింది. అలాగే చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారు చేసినట్లు తెలిసి ఉంటే దగ్గర ఉన్న పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలి. ప్రజలు గుడుంబా నిర్మూలనకు సహకరించాలి.

### నిఘా పెంచితే కట్టడి సులభతరం ఎసిపికిషోర్ కుమార్..

గుడుంబా విక్రయాల రవాణా పై మరింత నిఘా పెడితే కట్టడి సులభతరం అని ఏసిపి కిషోర్ కుమార్ అన్నారు వీరికి ఎక్కడి నుంచి వస్తుందని కోణంలో విచారణ జరిపి ఆదిలోనే కఠిన చర్యలు తీసుకుంటే మేలు జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు గుడుంబా తాగడం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐ రంజిత్ కుమార్ ఎస్సై ప్రమోద్ కుమార్ ఎక్సైంజి ఎస్సై జ్యోతి, సులోచన, మండల ఆర్ ఐ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా అమ్మిన తయారు చేసిన కఠిన చర్యలు

- నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్.
- గార్లగడ్డ తండాలో కార్డెన్ సెర్చ్
- నాటుసారా,పానకం ధ్వంసం,8 బైక్స్ సీజ్.




**నర్సంపేట, నేటిధాత్రి :**
నిషేధిత నాటు సారా తయారుచేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ హెచ్చరించారు. నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామపంచాయతీ సమీప గార్లగడ్డతండాలో నర్సంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ రీచ్ కార్యక్రమం (కార్డెన్ సెర్చ్) నిర్వహించారు. ఈ నేపథ్యంలో గార్లగడ్డ తండాలో 800 లీటర్ల గుడుంబా తయారుచేసే పానకం,15 లీటర్ల గుడుంబా ధ్వంసం చేశారు. అలాగే నెంబర్ ప్లేట్ లేని 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. అనంతరం తండావాసులకు గుడుంబా తయారు చేయడం అమ్మడం వల్ల అనర్థాలు, సైబర్ క్రైమ్, నార్కోటిక్ గంజాయి, ట్రాఫికింగ్. దయల్ 100 గురించి,1930 సైబర్ క్రైమ్ గురించి, కొత్త చట్టాలపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి కిరణ్ కుమార్ మాట్లాడుతూ యువకులు, కొందరు



విద్యార్థులు చిన్న వయసులోనే గంజాయి మత్తులో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. గుడుంబా తయారు చేయడం వాడడం వల్ల తక్కువ వయసులోని అనారోగ్యాలకు గురైతారని వివరించారు. కొందరు అనుచిత ఫోన్ నంబర్ల నుండి ఫైబర్ క్రైమ్ నేరాలకు పాల్పడుతుంటారని సెల్ ఫోన్ కు ఓటిపి చెప్పాలని ఫోన్ చేస్తే ఎవరు స్పందించకూడదని ఏసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సిఐ రమణమూర్తి,దుగ్గొండి సిఐ రాజగోపాల్ గౌడ్, ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి,దుగ్గొండి ఎస్సై వెంకటేశ్వర్లు, నల్లబెల్లి,ఖానాపురం ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

## సీపీఎం మండల కమిటీ.



**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి:**
తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ కు వెళ్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ఐనవోలు పోలీసులు అరెస్టు చేయడాన్ని సిపిఎం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలి. ప్రభుత్వం సమ్మె సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కనీస వేతనాలు ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని కోరుతూ హైదరాబాదులో ధర్నాకు వెళ్తున్న గ్రామపంచాయతీ కార్మికులను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని సిపిఎం అయినవోలు మండల కమిటి తీవ్రంగా ఖండిస్తుంది. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచాలి హక్కుల కోసం పోరాడే కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి సరిగా లేదు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం గురించి పదేపదే చెబుతుంది. ప్రజాస్వామ్యంలో పోరాడే హక్కు మాట్లాడే హక్కు సమస్యలపై తమ నిరసనతెలిపే హక్కు ప్రజలకు, కార్మికులకు ఉంటుంది దీన్ని ఈ విధంగా నిర్బంధం తో అణచాలని చూస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందనీ లింగయ్య హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన సిపిఎం మండల నాయకులు మడిగ నాగరాజు. అరెస్ట్ అయిన వారిలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొత్తూరు ఏసుబు,చంద్రయ్య, రవి, గట్టయ్య,మల్లేష్,కొమరమ్మ, రజిత, పూల,రేణుక బాబుతో పాటు 13 మంది అరెస్టు అయ్యారనీ లింగయ్య తెలిపారు.

# జర్నలిస్టు కృష్ణను పరామర్శించిన టీ.ఎస్.జే.యూ నాయకులు



**నేటిధాత్రి, వరంగల్ :**
తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టి.ఎస్.జే.యూ) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగబత్తిని కృష్ణ అనారోగ్య కారణాల రీత్యా హైదరాబాద్ లోని బేగంపేట మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న టీ.ఎస్.జే.యు కేంద్ర, రాష్ట్ర యూనియన్ నాయకులు మంగళవారం కృష్ణ ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నేషనల్ యూనియన్ జర్నలిస్ట్స్, ఇండియా (ఎన్.యు.జె) జాతీయ ఉపాధ్యక్షులు నారగోని పురుషోత్తం గౌడ్, టి.ఎస్.జే.యూ రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపాని నాగరాజు, యు.మహేష్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికొండ గంగరాజు, సహాయ కోశాధికారి ఆవునూరి కుమారస్వామి, సహాయ కార్యదర్శి నాగపురి నాగరాజు తదితరులు ఉన్నారు.

# ప్రవీణ్ కుమార్ కు బెకానే ఆఫ్ ఎంపవర్మెంట్ అవార్డు



**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి:**
జిల్లా బాలల పరిరక్షణ విభాగంలో ఇన్చార్జి డిసిపిఓగా పనిచేస్తున్న సౌరం ప్రవీణ్ కుమార్‌కు అవార్డు ఆఫ్ ఎక్సలెన్స్ (బెకానే ఆఫ్ ఎంపవర్మెంట్) వరల్డ్ డే అగనెస్ట్ ట్రాఫికింగ్ ఇన్ పర్సన్స్ సందర్భంగా మంగళవారం సుబేదారిలోని అసుంతా భవన్ లో జరిగిన కార్యక్రమంలో అదనపు డిసిపి ఎన్ రవికుమార్ చేతులమీదుగా అందుకున్నారు. ఫ్రాన్సిస్కాన్ మిషనరీస్ ఆఫ్ మేరి సాంఘీక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాలల రక్షణ సంరక్షణ కోసం కృషి చేసిన వారికి అందచేసిన అవార్డు గ్రహీతలలో ప్రవీణ్ కుమార్ ఒకరు. బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాల నిలుపుదల, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు మరియు రక్షణ సంరక్షణ అవసరమైన బాల బాలికల కోసం అందించిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రకటించినట్లు ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. వృత్తి పరంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ బాలల పరిరక్షణ విభాగంలో పనిచేస్తూ ప్రవృత్తి రీత్యా కవిగా , రచయితగా, గాయకుడిగా, వ్యాఖ్యాతగా రాణిస్తున్నాడు. తన సేవలను గుర్తించి అవార్డు ప్రదానం చేసిన సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, ప్రోగ్రాం అధికారి ఎర్ర శ్రీకాంత్, ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ కు కృతజ్ఞతలు తెలియచేశాడు. ఈ సందర్భంగా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, జిల్లా సంక్షేమ అధికారి కే.మధురిమ పలువురు అభినందించారు.

# డ్రగ్స్, సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన



**హసన్ పర్తి, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హసన్పర్తి సిఐ సురేష్ ఆధ్వర్యంలో సుమారు వందమంది విద్యార్థులకు డ్రగ్స్ / మత్తు పదార్థాలు వల్ల కలిగే నష్టాలపై, డ్రగ్స్ వాడడం వల్ల వాళ్ళ యొక్క మానసిక పరిస్థితులపై, సమాజంలో డ్రగ్స్ వల్ల ఎంతోమంది జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అనే విషయాలపై అదేవిధంగా సైబర్ క్రైమ్స్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి, ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలి అనే విషయాలపై క్లుప్తంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్లు పాల్గొనడం జరిగింది.

# ఏ ఫోన్ కాల్ వచ్చినా.. వెంటనే స్పందించాలి..

- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి...
- స్టేషన్‌కు వచ్చేవారిపట్ల నిర్లక్ష్యం వహించొద్దు..
- జిల్లా ఎస్పీ,డి.జానకి ఐపీస్

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
అన్ని వేళల్లో పోలీసులు రాత్రి పగలు అనే తేడా లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని.. శాంతి భద్రతల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని మహబూబ్ నగర్ జిల్లా సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) డి.జానకి అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం లోని రాజపూర్ మండల కేంద్రంలో మంగళవారం రోజు వార్షిక తనిఖీలో భాగంగా రాజాపూర్ పోలీస్ స్టేషన్‌ను జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్‌తో కలిసి ఆమె సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన అన్ని రికార్డులను ఆమె పరిశీలించరు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ..పోలీసులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ప్రజల నుండి ఎప్పుడు ఏ ఫోన్ కాల్ వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో నాటిన మొక్కలు .. పోలీస్ స్టేషన్‌లోని పరిసరాలు పరిశుభ్రత పచ్చదనంతో ఉండడంతో స్థానిక ఎస్ఐ రవి నాయక్ ను..పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ తో పాటు రాజాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News 31-07-2024 నేటిధాత్రి

# "మత్తు"లో యువత జీవితం చిత్తు



**నేటిధాత్రి, కథలాపూర్ :**
నేను ప్రపంచ దేశాలను తీవ్రంగా కలవర పడుతున్న భయంకరమైన సమస్యలలో మాదకద్రవ్యాల తయారీ అక్రమ రవాణా వినియోగం అత్యంత ముఖ్యమైనది. వీటిని అరికట్టడానికి చాలా దేశాలు కఠిన చట్టాలను, శిక్షలను సైతం అమలు చేస్తూ ఈ సమస్యను యుద్ధంతో సమానమైన తీవ్రతగా పరిగణిస్తున్నాయి. కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (పౌర మరియు మానవ హక్కుల సంస్థ) డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ తాలూకా మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు మరియు యువత సన్మార్గంలో నడవాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అలాగే ఈమధ్య కొన్ని కోట్ల మంది డ్రగ్స్ బారిన పడి, దానికి బానిసలా మారుతూ ఈ వ్యసనాల బారి నుంచి బయటపడలేక సతమతమవుతున్నారు మత్తు పదార్థాలు అలవాటు చేసుకుని విలువైన జీవితం నాశనం చేసుకుంటున్నారు. యువతను పట్టిపీడిస్తున్న ఈ మత్తు పదార్థాలపై ప్రభుత్వం మరియు పోలీసులు కఠినంగా వ్యవహరిస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అలాగే కుటుంబ సభ్యుల సహకారం మరియు ఉపాధ్యాయుల సహకారం తప్పనిసరి అని ఆయన తెలిపారు..

# నేటి బాలలే రేపటి పౌరులు

## కౌన్సిలర్ చైతన్య చౌహాన్..



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణ కేంద్రంలోని 9 వార్డు జయప్రకాష్ నగర్ ప్రాథమిక పాఠశాలలో కౌన్సిలర్ చైతన్య చౌహాన్ ఆధ్వర్యంలో చిన్నారులకు వాలంటరీ డే సందర్భంగా పండ్లు మధ్యాహ్న భోజనంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైతన్య చౌహాన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చేటట్లు చూడాలని టీచర్లకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న తమ దృష్టికి తేవాలని కోరారు. ఒక చిన్న చెట్టును కర్ర సహాయంతో పైకి ఎలా ఎదుగుతుందో నేటి విద్యార్థులకు ఉపాధ్యాయుల సహాయం కూడా అంతే అవసరమని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని వారికి బోధించే విద్యాబుద్ధులు ఉపాధ్యాయుల పేర్లను చిరస్థాయిలో నిలిచే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ నగర్ కాలనీవాసులు పత్తి కృష్ణయ్య, చికూరి శేఖర్, చికూరి వెంకటేష్, చికూరి వినోద్, మరియు వార్డు సభ్యులు శేఖర్, వినోద్ కుమార్, మరియు పాఠశాల టీచర్ చంద్రకళ, పాల్గొనడం జరిగింది.

# బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

## ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
బిజెపి ఓబీసీ మోర్చ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపిన నాయకులు అనంతరం ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి బీసీలకు అన్యాయం చేస్తుందని అన్నారు రాష్ట్రంలో బీసీ కులగనన వెంటనే చేపట్టి పూర్తయిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని లేకుంటే బీసీలకు రిజర్వేషన్లు అన్యాయం జరుగుతుందని అన్నారు రాష్ట్ర ఓబీసీ మోర్చ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందన్నారు. తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేయాలి గొల్ల కురుమలకు రెండో దశ గొర్రెలను పంపిణీ చేయాలి మత్స్యకారులకు సబ్సిడీతో కూడిన చాప పిల్లల పంపిణీ చేయాలి ముదిరాజ్ గంగపుత్ర పద్మశాలి గౌడ మేదరి చాకలి ఇతర బీసీ కులస్తులకు కేంద్ర ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన తక్షణమే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి కార్యక్రమంలో వేముల రాజ గౌడ్ కంబాల రాజయ్య ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు బట్టు రవి గుండా సురేష్ మాచనవేని రవీందర్ నాంపల్లి కుమార్ చెక్క శంకర్ జాడిగట్టయ్య కంచం నరసింహమూర్తి అనప మహేష్ ఆవుల సంతోష్ వట్టెం తిరుపతి తాండ్ర హరీష్ గుండె వీణ కృష్ణ గట్ల శ్రీనివాస్ సిల్వర్ కార్తిక్ అన్నరాజ్ అనిల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల అరెస్టు




**జమ్మికుంట :నేటిధాత్రి :**
సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళుతున్న గ్రామపంచాయతీ కార్మికులను ,కార్మిక నాయకులను ముందస్తుగా జమ్మికుంట పోలీస్‌లు స్టేషన్లో అరెస్టులు చేయడం సరికాదని, ఎన్నికల ముందు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయాలని, అనేక సంవత్సరాల తరబడి పని చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్ అందరిని సహాయ కార్యదర్శిగా నియమించాలి, కార్మికులందరినీ, పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని, పిఎఫ్ ,ఈఎస్ఐ ,ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కార సాధనకై, ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు, దీనికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక వర్గం తరలి వెళ్తున్న సందర్భంలో, ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం, వల్ల సమస్య పరిష్కారం కాదని, ఏదైతే ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాల వద్దకు వచ్చి మా ప్రభుత్వం ఈ మీ సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చే ప్పినట్లు వాటిని పరిష్కారం చేయాలని గత ఆరు నెలలుగా పంచాయతీరాజ్ మంత్రి గారు అయినటువంటి సీతక్క గారిని, కమిషనర్ ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో గత్యంత పరిస్థితులలో రాష్ట్ర యూనియన్ పోరాటానికి పిలుపునిచ్చిందని, ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కారం చేయనట్లయితే మరో, సమ్మె ,పోరాటానికి కూడా పూనుకుంటామని ఈ సందర్భంగా అరెస్టు అయిన అనంతరం విలేకరుల సమావేశంలో తెలిపారు.
ఈ కార్యక్రమంలో, జిపి యూనియన్ మండల ఉపాధ్యక్షులు మ్యాక మల్లరాము , కారో బార్ మండల అధ్యక్షులు రాచాపల్లి స్వామి ,నాయకులు అంబాల సదానందం ,అప్పల ప్రవీణ్, లద్దునూరి కుమార్, గరిగంటి రవి, జైపాల్, పురుషోత్తం, అశోక్ ,రమేష్, రవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే రికార్డు

- తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం
- మొగుళ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
స్వతంత్ర భారతచరిత్రలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం తలపెట్టలేనంత పెద్ద మొత్తంలో రైతులకు రుణమాఫీ చేస్తూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం రికార్డు నెలకొల్పిందని మొగుళ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న అన్నారు. మంగళవారం ఆయన మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తొలి విడతలో రూ. 1లక్షలోపు రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేసిందని, రెండో విడతలో రూ. 1. 50లక్షల లోపు రుణాల మాఫీ కింద 12 రోజుల వ్యవధిలోనే లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 12,224 కోట్లను జమ చేసి రైతుల కళ్ళలో ఆనందం వెల్లి విరిసేలా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతు సోదరులంతా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచే రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ నిధులు జమ అయ్యే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. మాట ఇచ్చిన విధంగా ఆగస్టులోనే మూడో విడత చేపట్టి మొత్తం రూ. 31వేల కోట్ల రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రం కూడా ఇంత స్వల్ప వ్యవధిలో ఇంత పెద్ద మొత్తంలో రైతులకు రుణమాఫీ చేయలేదని, ఆ ఘనత తెలంగాణ ప్రజా ప్రభుత్వానికే దక్కడం తెలంగాణ వాదిగా తనకు గర్వంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియను రాజకీయ ప్రయోజనాల దృష్టితో చూడబోదని, అన్నదాతలు బాగుండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని చెప్పారు. నాటి నెహ్రూ కాలం నుంచీ నేటి రాహుల్ గాంధీ తరం వరకు కాంగ్రెస్ పార్టీ చరిత్ర పొడవునా రైతు పక్షపాతిగానే కొనసాగుతోందని మోటే ధర్మన్న గుర్తుచేశారు. తెలంగాణలో గత ప్రభుత్వం పదేండ్లలో పట్టుమని లక్ష రూపాయాల రుణమాఫీ కూడా సజావుగా చేయలేకపోయిందని, గత పాలకులు రాష్ట్రంపై మోపిన అప్పుల భారాన్ని నిభాయిస్తూనే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రూ. 2లక్షల రుణమాఫీని అమలు చేస్తున్నదని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ కోసం 12 రోజుల్లోనే రూ. 12వేల కోట్లు సమకూర్చిన సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జులై 18న మొదటి విడతలో 11,34,412 మంది రైతుల ఖాతాల్లో రూ. 6034.96 కోట్లు జమకాగా, నేడు (జులై 30న) రెండవ విడతలో 6,40,223 మంది రైతుల ఖాతాల్లో రూ. 6190.01 కోట్లు జమ అవుతున్నాయని, ఆగస్టు పూర్తయ్యేలోపే చివరిదైన మూడవ విడతలో 17,75,235 మంది రైతుల ఖాతాల్లో రూ. 12224.98 కోట్లు జమ చేయడంతో రూ. 2లక్షల రుణమాఫీ ప్రక్రియ పూర్తికానుందన్నారు.


# ప్రధాన కార్యదర్శికి నియామక పత్రాన్ని అందజేసిన జగదీశ్వర్ గౌడ్



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
మంగళవారం రోజు శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇం చార్జ్ జగదీశ్వర్ గౌడ్ గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు 121 డివిజన్ జనరల్ సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ చేపట్టినటువంటి ప్రతి కార్యక్రమాన్ని విజ యవంతం చేస్తామని దీనికి సహక రించినటు వంటి 121 డివిజన్ సీనియర్ నాయ కులకు డివిజన్ కార్యవర్గ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు శేర్లింగంపల్లి నియోజకవర్గం 121 డివిజన్ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందు కున్న మునగాల ఉదయ్ రావు పత్రిక మిత్రులతో ఆయన మనసులోని భావాన్ని వ్యక్తం చేశారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

- రెండో విడత రుణమాఫీ నిధుల విడుదల
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబడినటువంటి రుణమాఫీ 2024 లో భాగంగా రెండు లక్షల లోపు రుణాలు కలిగిన రైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధులు విడుదలలో భాగంగా రెండో విడత లక్ష యాభై వేల లోపు పంట రుణం కలిగిన రైతులకు నిధుల విడుదల కార్యక్రమం సీఎం అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ నందు పంపిణీ కార్యక్రమం ప్రారంభించబడింది. ఇందులో భాగంగా ఈ కార్యక్రమం సమీకృత కలెక్టర్ భవన సముదాయం మీటింగ్ హాల్ నందు రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేయాలనే ఉద్దేశంతో రైతుకు సరైన సమయంలో రుణమాఫీ చేయడం ద్వారా తన పెట్టుబడి ఖర్చులకు మరియు ఎరువులు పురుగుమందుల అవసరాలకు రుణమాఫీ నిధులు పనికి వస్తాయని క్షేత్రస్థాయిలోని రైతులను రుణ విముక్తి చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం కృత నిశ్చయంతో రుణమాఫీ నిధులను విడుదల చేయడం జరిగిందని రెండు లక్షల లోపు రుణాలు కలిగిన రైతులకు కూడా త్వరలోనే నిధులు విడుదల చేస్తాయని ఇప్పటివరకు మొదటి విడతలో భాగంగా జిల్లాలోని 47,968 మంది రైతులకు 238.81 కోట్లు నిధులు జమ కావడం జరిగిం దని, మంగళవారం సీఎం చేతుల మీదుగా జిల్లాలోని 21,517 మంది రైతులకు 202.98 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందని, రెండు విడతల్లో జిల్లా వ్యాప్తంగా 69,495 మంది రైతులకు 441.79 కోట్ల నిధులు జమ కావడం జరిగిందని తెలిపారు. రుణమాఫీకి సంబంధించిన ఎలాంటి సందేహాలు ఉన్న ఫిర్యాదులున్న క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణాధికారి మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారి జిల్లా స్థాయిలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాల్లో ప్రత్యేక ఫిర్యాదు విభాగాలు ఏర్పాటు చేయడమైందని అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ అందే విధంగా పటిష్ట చర్యలు చేపడుతున్నామని రైతులు ఎలాంటి అపోహలకు పోకుండా తమకు రుణమాఫీ సంబంధించిన సందేహాలను వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని అదేవిధంగా రుణమాఫీ జరిగిన రైతుల ఖాతాలను రెన్యువల్ చేసి రైతులకు కావాల్సిన డబ్బులను వెంటనే విడుదల చేయాలని బ్యాంకర్లను కోరారు క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటూ రైతులకు రుణమాఫీకి సంబంధించిన సందేహాలను నివృత్తి చేస్తూ రుణమాఫీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు మరియు బ్యాంకు అధికారులకు మధ్య సమన్వయపరదాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ జిల్లా సహకార శాఖ అధికారి కరుణ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మూర్తి , జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లు అదనపు వ్యవసాయ సహాయ సంచలకులు మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అమాయక రైతులను ఆదుకోండి..

- బెదిరించి భూములను కబ్జా చేసుకుంటున్నారని ఎస్పీకి, కలెక్టర్‌కు రైతుల మొర
- ఇలాంటి వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని రైతుల ఆవేదన..



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని వెన్న చేడ్ గ్రామానికి చెందిన దొడ్డే చెన్నయ్య తండ్రి పేరు దోడ్డే పోషయ్య పెద్దవార్వాల్ గ్రామంలోని సర్వే నంబర్ 175 లో 3 ఎకరాల 39 గుంటల విస్తీర్ణం గల భూమిని పట్టాదారుకు తెలియకుండానే అగ్రికల్చర్ ఆఫీసర్, స్థానిక ఎమ్మార్వో నాగలక్ష్మి తో చేతులు కలిపి భూ యజమానికి తెలియకుండానే స్లాట్ బుక్ చేశారని, రైతుకు సంబంధించిన ఆధార్ కార్డు పట్ట పాసు బుక్కు వారి దగ్గరే ఉన్నందున ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను బెదిరించి కిడ్నాప్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకునే పరిస్థితి ఇక్కడ కొనసాగుతుందని ఇప్పటికైనా స్థానిక జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఎస్పీ జానకి ఐపీఎస్, వారు స్పందించి అక్రమార్కులపై విచారణ జరిపి చట్టరిత్య చర్యలు తీసుకొని కబ్జాదారులను అరెస్ట్ చేసి జైలుకు పంపించాలని బాధిత రైతులు జిల్లా కలెక్టర్ ని మరియు ఎస్పీ ని వేడుకుంటున్నారు. బాధితులకు అండగా ఉండి వాళ్ల సమస్య గురించి అధికారులతో మాట్లాడిన గండీడ్ మండల అంబేడ్కర్ సంఘం నాయకులు హస్నాబాద్ వెంకటయ్య చేన్నాయపల్లి తండా రాజు కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోలేని మున్సిపల్ అధికారులు

- డ్రైనేజ్ పై రెస్టారెంట్ అక్రమ నిర్మాణాన్ని ఆపేదెవరు ?
- అక్రమ రెస్టారెంట్ నిర్మాణానికి ఇప్పటివరకు దరఖాస్తు కూడా లేదు
- జిల్లా అధికారులైన కల్పించుకుంటే బాగుంటుంది
- ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న అక్రమ రెస్టారెంట్ నిర్మాణం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :**
కొత్తగూడెం మున్సిపాలిటీ 27వ వార్డులో అక్రమంగా డ్రైనేజ్ పై రెస్టారెంట్ నిర్మాణం గత నెల రోజులుగా చురుకుగా పనులు జరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా పత్రికలలో ప్రచురిస్తున్నప్పటికీ అధికారులు ఏటువంటి చర్యలు తీసుకెలేకపోతున్నారు. మున్సిపల్ అధికారులను డ్రైనేజ్ పై అక్రమంగా నిర్మిస్తున్న రెస్టారెంట్‌పై చర్యల కొరకు వివరణ కోరగా ఎటువంటి నిర్మాణాలకు గాని రెస్టారెంట్లకు కానీ అనుమతులు ఇవ్వలేదని వారి ఇప్పటివరకు దరఖాస్తు కూడా చేసుకున్న దాఖలాలు లేవని టిపిఓ బదిలీపై వెళ్లినారని నూతనంగా టిపిఓ వచ్చిన తర్వాత మురుగు కాలువ పై అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని కచ్చితంగా తొలగిస్తామని వాటికి ఎటువంటి అనుమతులు లేవని వారన్నారు. అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేయవద్దని మున్సిపాలిటీలో అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేసుకోవాలని అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరిగిన ఉపేక్షించేది లేదని ప్రతి ఒక్కరు మున్సిపాలిటీ కి సహకరిం చాలని కమిషనర్ కోరుతూనే ఉన్నారు. గత కొన్ని రోజులుగా డ్రైనేజ్ పై రెస్టారెంట్ నిర్మాణాన్ని నిర్మిస్తున్నారు. పోస్ట్ ఆఫీస్ నుండి హెడ్ ఆఫీస్ వెళ్లే రోడ్డు ఇరువైపులా నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా చురుకుగా పనులు సాగుతున్నాయి .ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటానికి డ్రైనేజీల పైన కూడా రెస్టారెంట్లు నిర్మిస్తున్నారని ప్రజల ఆరోగ్యాలు వారికి అవసరం లేదని డబ్బు వారి లక్ష్యం అని మురుగు కాలువలపై ఇటువంటి రెస్టారెంట్లను నిర్మించద్దని వెంటనే ఇటువంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. ఎవరు ఏమి చేయలేరు అన్న ధీమాతో అక్రమ పద్ధతిలో రెస్టారెంట్ ని నిర్మిస్తున్నారని మరి వీటికి ఎటువంటి అనుమతులు లేవని రావని పలువురు చెబుతున్నారు. మరి ఇటువంటి అక్రమ రెస్టారెంట్లకు అనుమతులు ఉంటాయా ఇది సజావుగానే కొనసాగుతుందా ఒకవేళ అనుమతులు లేకుండానే రెస్టారెంట్లు ప్రారంభిస్తారా మరి వేసి చూడాల్సిందే. చురుకుగా ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న డ్రైనేజ్ పై నిర్మిస్తున్న అక్రమ రెస్టారెంట్. జిల్లా అధికారులు కల్పించుకొని ప్రజలకు ప్రభుత్వం పై ప్రభుత్వ అధికారులపై చులకన తీసివేసే దిశగా పనిచేస్తే బాగుంటుందని పలువురు కోరుచున్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి




## సిఐ ఆదిరెడ్డి, గోనయో పౌడర్ వడ్ల ప్రశాంత్..

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మంగళవారం రోజు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల కేంద్రంలో గోనయో ఫౌండేషన్ తరుపునా నిర్వహించిన ఏంటి నారకోటిక్ డ్రగ్స్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి, గోనయో ఫౌండేషన్ సభ్యులు,మరియు ప్రభుత్వ,బాలికల,బాలల కళాశాల విద్యార్థులు,వైష్ణవి,చైతన్య,విశ్వ వికాస్ ప్రైవేట్ జూనియర్ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.
ఈ ర్యాలీని ఉద్దేశించి సీఐ ఆదిరెడ్డి,మరియు గోనయో ఫౌండర్ వడ్ల ప్రశాంత్ చారి, మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్లే జరిగే అనర్థాలు,ఎలా అరికట్టాలో మరి యు మంచి సమాజం నిర్మాణం కోసం విద్యార్థులు, యువత మరియు ప్రతీ కుటుంబ వ్యవస్థ కూడా బాధ్యతగా వ్యవహరించి మెరుగైన సమా జం కోసం,అభివృద్ధికోసం నైతిక విలువలతో కూడిన మత్తు పదార్థాల రహిత తెలంగాణ రాష్ట్ర, ఏర్పాటుకు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు..

# ఎస్ఐ ని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలో మంగళవారం రోజున నూతనంగా బాధ్యతలు చేపట్టి ఎస్ ఐ ఆర్ అశోక్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించిన గణపురం బిఆర్ఎస్ నాయకులుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి నాయకులు ఐలోని రాంచంద్రారెడ్డి ఉడుత సాంబయ్య పేరాల దేవేందర్ రావు దాసరి రవీందర్ తోట శ్రీనివాస్ కట్ల శంకరయ్య వాజిత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అక్కమ్మ ను ఆదుకోండి..

- ఆమెకు న్యాయం చేయండి..
- నవాబుపేట మండలం యువ నాయకుడు శ్రీకాంత్ ముదిరాజ్..



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం లోని నవాబుపేట మండలం తీగలపల్లి గ్రామానికి చెందిన ఎరుకలి అక్కమ్మ పై గత కొన్ని రోజులుగా వస్తున్న వార్తలపై ఇప్పటివరకు రాజకీయ నాయకులు ఎవరు స్పందించడం లేదు, మంగళవారం రోజు శ్రీకాంత్ ముదిరాజ్ ఆమె గుడిసె స్థితిలావస్థలో ఉండడం తెలుసుకొని నవాబుపేట మండలం యువ నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్ సందర్శించారు. ప్రభుత్వం మారినా మా బతుకులు మారలేదని ఆయన అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని కోరుతూ, వీలైనంత త్వరగా తీగలపల్లి ఎరుకలి అక్కమ్మ కీ ఒక ఇల్లును నిర్మాణం చేసి ఆమెను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

# టౌన్ ఎస్సైని కలిసిన వికలాంగులు




**వనపర్తి, నేటిధాత్రి :** ఫ్రెండ్షిప్ డే సందర్భంగా టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ జయన్నను మర్యాదపూర్వ కంగా కలిసామని జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు ప్రభు స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభు స్వామి వెంట తాగూర్ గంధం నాగరాజు నగేష్ బాలరాజు తదితరులు ఉన్నారు.

# అయ్యా కలెక్టర్ గారు ఏది నిజం.!

- రైతుల రుణమాఫీ 863,లేక 601 రైతులకు జరిగిందా.
- కలెక్టర్ విడుదల చేసిన లెక్కలకు, అధికారుల వద్ద ఉన్న లెక్కలు కుదరడం లేదు.
- ఉమ్మడి మండలంలో నాలుగు బ్యాంకులు ఉంటే, మూడు బ్యాంకులు కలెక్టర్ లిస్టులో, వ్యవసాయ అధికారుల వద్ద నాలుగు బ్యాంకుల లిస్టు.262 రైతుల పేర్లు లెక్కలు లేనట్టేనా.
- జిల్లా కలెక్టర్ విచారణ జరిపి మండల రైతులకు న్యాయం జరిగేలా చూడాల్సిన అవసరం.

**మహాదేవపూర్, నేటిధాత్రి:**
రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ఒకవైపు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న క్రమంలో మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో మాత్రం 262 రైతుల పేర్లు బ్యాంకుల్లో రెండవ విడత రుణమాఫీ పొందారా లేదా అనే సందిగ్ధ పరిస్థితి నెలకుంది. మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ జిల్లావ్యాప్తంగా రెండవ విడత రైతు రుణమాఫీ జాబితాను విడుదల చేయడం జరిగింది. వాటిలో ఉమ్మడి మహాదేవపూర్ మండలంలో 863 రైతులకు గాను 9997 3 5 0 7 రూపాయల బకాయిలను ప్రభుత్వం పట్టిందని రైతులు బ్యాంకర్లకు ఇలాంటి బకాయిలు లేవని స్పష్టం చేశారు. కానీ వ్యవసాయ శాఖ వద్ద ఉన్న లెక్కలు మాత్రం 601 రెండు మండలాలకు కలుపుకొని రైతులకు రుణమాఫీ జరిగిందని చెప్తున్నారు, ఉమ్మడి మండలంలో నాలుగు బ్యాంకులు ఉండగా జిల్లా కలెక్టర్ అందించిన జాబితాలో మూడు బ్యాంకుల వివరాలు మాత్రం ఇవ్వడం జరిగింది. మహాదేవపూర్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ వివరాలు కలెక్టర్ జాబితాలో చేర్చలేదు, ఒకవైపు కలెక్టర్ సంఖ్య వ్యవసాయ అధికారుల సంఖ్య పొంతన లేకపోవడంతో రైతులు సందిగ్ధంలో పడ్డారు. ఉమ్మడి మండలంలో యూనియన్ బ్యాంక్ మరియు తెలంగాణ గ్రామీణ బ్యాంకులకు సంబంధించి నాలుగు శాఖలు ఉన్నాయి, మహాదేవపూర్ యూనియన్ బ్యాంక్ తో పాటు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అలాగే సూరారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖలో మహాదేవపూర్ మండలం తో పాటు పలిమెల మండలాలకు సంబంధించి రైతులు రుణాలు పొంది ఉన్నారు, ప్రస్తుతం పలిమెల మండలానికి 168 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని వ్యవసాయ శాఖ చెప్తున్నప్పటికీ జిల్లా కలెక్టర్ లిస్టులో మాత్రం సూరారం గ్రామీణ బ్యాంక్ పరిధిలో రైతుల రుణమాఫీ జరిగిన సంఖ్య తెలిపారు, కానీ మహాదేవపూర్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ శాఖలో పరిమళ మండలానికి సంబంధించిన అనేక రైతులు సంవత్సరాల నుండి రుణాలు తీసుకోవడం జరిగింది కానీ యూనియన్ బ్యాంక్ మహదేవ్పూర్ పరిధిలో వివరాలు పొందుపరచలేదు, వ్యవసాయ శాఖ వద్ద మహాదేవపూర్ మండలానికి సంబంధించి 433 రైతులకు రుణమాఫీ జరిగినట్లు వివరాలు ఉన్నాయి, కానీ కలెక్టర్ ద్వారా అందించిన లిస్టులో మాత్రం మహాదేవపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ 378, సూరారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ 138, కాళేశ్వరం యూనియన్ బ్యాంక్ శాఖ లో 347, మొత్తం కలుపుకొని 863 రైతులకు రుణమాఫీ జరిగినట్లు వివరాలు దించడం జరిగింది. ఇక వ్యవసాయ శాఖ వద్ద మాత్రం జిల్లా కలెక్టర్ అందించిన రైతు రుణమాఫీ వివరాలు వ్యవసాయ శాఖ వద్ద ఉన్న రుణమాఫీ రైతుల వివరాలు కలవడం లేదు, పరిమిల మండలానికి సంబంధించి 168 రైతుల రుణమాఫీ జరిగింది అని అధికారులు చెప్తున్నారు కానీ జిల్లా అధికారి పెట్టిన రైతుల వివరాలు బ్యాంక్ శాఖల వారిగా కేటాయించిన రైతుల సంఖ్య ఎందుకు కలవడం లేదు, జిల్లా కలెక్టర్ అందించిన వివరాల్లో ఉమ్మడి మండలానికి సంబంధించిన ఏదైనా ఒక బ్యాంకు శాఖ వివరాలు తప్పిపోయాయా లేక వ్యవసాయ శాఖ వద్ద ఏదైనా తప్పు జరిగిందా ఒక జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పొందుపరిచి నటువంటి వివరాల్లో లోపాలు జరగవు కానీ ఆ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ అందించిన వివరాల్లో ఏమైనా లోపాలు ఉన్నాయా, అనే విషయంపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ జిల్లా అధికారి మరియు మండల అధికారులతో విచారించి రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఉమ్మడి మండల రెండవ విడత రుణమాఫీ వివరాలు

# మధ్యాహ్నం భోజన వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి

- మధ్యాహ్నం భోజన పథకం యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సుగుణ
- నేడు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- డీఈఓ కి వినతి పత్రం అందజేత



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని నేడు చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపుని వ్వడం జరిగిందని మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐట యూసీ (అనుబంధం) రాష్ట్ర అధ్యక్షు రాలు కొరిమి సుగుణ పిలుపునిచ్చారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి కి మధ్యాహ్న భోజన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించడం సందర్భంగా డిఇఓ రాజేందర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు హైదరాబాదులో జరిగే మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి వంట కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన వర్కర్స్ కు పదివేల గౌరవ వేతనం చెల్లించాలని కోరారు. అట్లాగే అంగన్వాడి సెంటర్లకు సప్లై చేస్తున్న విధంగా మధ్యాహ్న భోజన వంట కార్మికులకు కోడిగుడ్లు అట్లాగే గ్యాస్ సరఫరా చేయాలని ఈ సందర్భంగా సుగుణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండేటి మల్లక్క, అల్లం సుగుణ, వరలక్ష్మి, స్వర్ణలత, రాజేశ్వరి, మనమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నిజాంపేట, నేటిధాత్రి:**
కూచన్ పల్లి వ్యవసాయ క్షేత్రంలో చల్మెడ గ్రామానికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం రోజున ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఎక్కల దేవి రాజయ్యకు 60000, కోరబోయిన లక్ష్మి కి 42000, బాజ యాదగిరి కి 18000 రూపాయల చెక్కులు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ నరసింహారెడ్డి , ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, తిరుమల స్వామి దేవస్థానం కమిటీ మెంబర్ బాజా రమేష్, జంగి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.


# బీజేపీ శాసనసభ పక్ష నేత కాటిపల్లికి కృతజ్ఞతలు

- విద్యుత్ ఆన్ మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కిరణ్ గౌడ్

**మొగులపల్లి, నేటిధాత్రి:**
సోమవారంజరిగిన శాసనసభ సమావేశాలలో తెలంగాణ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆన్ మ్యాన్డ్ కార్మికులను టీజీ ఎన్ పి డి సి ఎల్ లో ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించిన్నటుగా..టీజీ ఎన్ పి డి సి ఎల్ సంస్థలో కూడా అన్ మ్యాన్డ్ కార్మికులను క్రమబద్ధికరించాలని కామరెడ్డి ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ శాసనసభ పక్ష నేత కాటిపల్లి వెంకటరమణారెడ్డి అసెంబ్లీ సమావేశాలలో ఆన్ మ్యాన్డ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై గలమెత్తి వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడాన్ని ఆన్ మ్యాన్డ్ కార్మికుల పక్షాన స్వాగతిస్తున్నామని తెలంగాణ విద్యుత్ ఆన్ మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కిరణ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.



# డీసీఆర్బీ సిఐ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ చెక్పోస్టులో డీసీఆర్బీ సిఐ ఆధ్వర్యంలో వాహనాల చెకింగ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా హైదరాబాద్ వెళుతున్న ఆశ వర్కర్లను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు అనుమతి లేకుండా ఎవరైనా ధర్నాలకు గాని ఇంకా ఏమైనా కార్యక్రమాలకు వెళ్తే తప్పనిసరిగా పోలీస్ పర్మిషన్ తీసుకోవాలని అలాగే మండలంలో ప్రజలు ఏమైనా చట్టరీత్యా చర్యకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వాహనదారులు సరైన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు అలాగే వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి తనిఖీల కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతులు రుణమాఫీ సద్వినియోగపరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా రెండో విడత రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. మొదటగా హైదరాబాద్ నుంచి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల ఖాతాల్లోకి నిధులు విడుదల చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం అమలులో భాగంగా ఈరోజు రెండో విడత నిధుల విడుదల లో భాగంగా 1,50,000 లోపు రుణాలు ఉన్న రైతులు అందరికీ తమ ఖాతాల్లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రెండో విడత రైతు రుణమాఫీ లో భాగంగా16377 మంది లబ్ధిదారుల కు గాను 137,21,96,477 రూపాయలు ఈ రోజు రైతుల ఖాతా ల లో జమ చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు తమ ఇల్లు మరియు పొలాలలో నీటి కుంటలు ఏర్పాటుకు ఉపాధి హామీ పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఆ నీటి కుంటల్లో ప్రభుత్వం తరపున ఉచితంగా అజోల్ల నాచు పెంపకం చేపట్టమన్నారు. నీటి కుంటలో కొర్రమీను చేపలు పెంపకం ప్రయోగాత్మకంగా చేపట్టాలన్నారు. దీని ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. రైతులు పశు సంపద సంరక్షణలో భాగంగా పశువుల కొట్టాలు ఏర్పాటు చేసుకోవాలని, ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన పశువుల కొట్టాలకు తిరిగి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. జిల్లాలోని ములకలపల్లి మండలం పాతూరు గ్రామంలో రైతులు చేపలు పెంపకం చేపడుతున్నారని తెలిపారు. అదేవిధంగా దుమ్ముగూడెం లోని రైతులు బాతులు పెంపకం ద్వారా మంచి లాభాలను గడిస్తున్నారని, దేశంలోని చాలా రాష్ట్రాల్లో రైతులు బాతులు పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. రైతులు రుణమాఫీ ద్వారా వచ్చిన డబ్బుతో పొలాన్ని సారవంతంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మన జిల్లాలో



రైతుబిడ్డ అంతర పంటలు చేపలు మరియు బాతులు పెంపకం తదితర పంటల ద్వారా సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆదాయం కంటే ఎక్కువ ఆదాయం వ్యవసాయం ద్వారా సంపాదించవచ్చు అని తెలిపారు. రైతులు ధైర్యం చేసి వినూత్న పంటల వైపు అడుగు వేయాలని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీలో ఎటువంటి సమస్య వచ్చినా బ్యాంకర్లు ఏ ఈ ఓ కు తెలియజేయాలని వారు వెంటనే సమస్యను జిల్లా కార్యాలయానికి తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు. రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలను వినియోగించుకొని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, రైతులకు ఎటువంటి సహాయం కావాలన్నా ప్రభుత్వ యంత్రాంగం మరియు అధికారులు అన్నివేళలా సిద్ధంగాఉంటారని తెలిపారు. అనంతరం రైతు రుణమాఫీ రెండో విడత నిధులు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులైన రైతులకు కలెక్టర్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎస్ఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, జిల్లా సహకార అధికారి ఖుర్షిద్,కెవికె శాస్త్రవేత్త లక్ష్మీనారాయణమ్మ, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ రెడ్డి, అన్ని బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత రైతుల రుణమాఫీపై హర్షం

- కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రమావత్ వినోద్

**నిజాంపేట, నేటిధాత్రి:**
ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానన్న మాట నిలబెట్టుకున్న రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని రెండో విడత రైతుల రుణమాఫీ పై నిజాంపేట మండల యూత్ అధ్యక్షులు రమావత్ వినోద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2 లక్షలు ఏకకాలంలోనే రుణమాఫీ చేసి రైతుల రుణ ఖాతాలో జమ అవుతుందని పేర్కొన్నారు. ఇది రైతు పక్షపాతి ప్రభుత్వమని మరోసారి నిరూపించుకున్నారని. తెలంగాణలోని చారిత్రాత్మకమైన ఈ రైతు రుణమాఫీ కార్యక్రమం గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని రైతును రాజు చేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు పోతుందన్నారు. లక్ష రూపాయల రుణాలు ఉన్న రైతులకు రుణ నిధులు ఖాతాలో నేరుగా జమవుతున్నాయని. రెండో విడతలో 1.50 లక్ష రూపాయల లోపు రుణాలు ఉన్న రైతుల ఖాతాలో జమ అయ్యాయని. ఆగస్టు 15 లోపు రెండు లక్షల లోపు రుణాలు ఉన్న రైతులందరికీ మాఫీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు విడతల



వారీగా రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల పక్షాన నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గాయని రజిత శశి కు జాతీయస్థాయి గౌతమి నంది పురస్కారం

**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండలంలోని కర్కపల్లి గ్రామానికి చెందిన గడ్డం రజిత జాతీయస్థాయి గౌతమి నంది మయూరి పురస్కారం 2024 బంగారు నంది అవార్డు అందుకున్నారు ఆదివారం హైదరాబాదులో త్యాగరాయ గాన సభలో గౌతమేశ్వర గోసంరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన బంగారు నంది పురస్కారం సభలో విశ్వవిఖ్యాత ఎస్వీఆర్ వెంకటేష్ గోల్డ్ మన్ సూర్య భాయ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంది రజిత ప్రస్తుతం జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారథి సంస్థలో గాయనిగా పనిచేస్తూ ప్రస్తుతం అభివృద్ధి సంక్షేమ పథకాలపై




కళాజాత ప్రజా చైతన్య గీతాలను ఆలపిస్తున్నారు గడ్డం రజిత శశి బంగారు నంది అవార్డు అందుకోవడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కుమారుని జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత

**జైపూర్, నేటిధాత్రి:**
జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన సురేందర్ శారద దంపతుల





కుమారుడు సూరజ్ చిన్న వయసులోనే అకాల మరణం చెందడంతో వారి కుటుంబం శోకసముద్రంలో మునిగిపో యారు. ఈరోజు కుమారుని పుట్టినరో జు సందర్భంగా కుమారుని జ్ఞాపకార్థం టేకుమట్ల ప్రభుత్వ పాఠశాలలో మరియు వారి కుమారుడు చదువుకున్న మంచిర్యాల ఆర్ బి హెచ్ వి పాఠశాల లో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పరీక్ష ప్యాడ్స్, స్కేల్, పెన్సిల్ విద్యార్థులకు అందజేశారు. అలాగే మానవ సేవ ఫౌండేషన్ ద్వారా వంద మంది నిరుపే దలకు ఫుడ్ డొనేట్ చేయడం జరిగింది.

# ఆర్టీసీ బస్సుకు కారు ఢీ పలువురికి గాయాలు


**నిజాంపేట, నేటిధాత్రి:** మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని నంది గామ గ్రామ శివారులో కారు అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొన్నది. ఈ ఘటనలో నిజామాబాద్ జిల్లా నవిపేట్ మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన సంగినాల దీప భర్త అరుణ్ ఇద్దరు పిల్లలతో కలిసి సిద్దిపేటలో డీఎస్సీ ఎగ్జామ్ రాయడానికి కారులో వెళు తున్నారు. ఈ క్రమంలో కారు డ్రైవర్ అతి వేగంగా నడుపుతూ ఎదురుగా వస్తున్న ఆర్టీసీ ను ఢీకొట్టగా డ్రైవర్ తొసహా, దిప,భర్త ఆరున్ తో పాటు 2 పిల్లల కి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రైవేట్ వాహనంలో చికిత్స నిమిత్తం




ఆస్పత్రికి తరలించారు. ముందుగా ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తమై కారు ప్రమాదాన్ని పసిగట్టి ఆపడంతో పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న నిజాంపేట పోలీసులు ఘటనస్థలి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు ఆధ్వర్యంలో నియామకాలు

**నిజాంపేట, నేటిదాత్రి:**
నిజాంపేట మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ చేతుల మీదుగా జిల్లా కార్యాలయంలో నిజాంపేట గ్రామానికి చెందిన పప్పుల సిద్ధరామిరెడ్డి ని మండల ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది అలాగే కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ చేతుల మీదుగా నిజాంపేట గ్రామ వాసి అయిన పంజా బాబు ను కిసాన్ మోర్చా అధ్యక్షునిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పప్పుల సిద్ధరాం రెడ్డి , పంజా బాబు మాట్లాడుతూ పార్టీ మాపై నమ్మకంతో మాకు ఇచ్చిన




బాధ్యతను బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అలాగే మాకు ఈ బాధ్యత ఇచ్చిన జిల్లా, మండల నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిమ్మనమైన శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మహంకాళి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మెదక్ ఆర్ డి ఓ రమాదేవి

**నిజాంపేట, నేటిధాత్రి:**
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తున్నామని మెదక్ ఆర్డిఓ రమాదేవి తెలిపారు. నిజాంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆర్డిఓ రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల చుట్టూ పరిసరాలను ఆమె పరిశీలించారు. విద్యార్థుల కు అందుతున్న భోజనాన్ని ఆమె పరిశీలించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం లో పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజన అందించే విధంగా కృషి చేయాలని



సూచించారు. విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్ కుమార్, ఆర్ ఐ గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానమాల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# నిధులు సరే !నీవెక్కడ సారు..?

- ప్రేగు బంధం కాస్త ప్లేన్(ఫ్లైట్) బంధమే అయ్యేనా...?
- ప్రేగు బంధం విలువ తెలియకనే జర్మనీ వెళ్లావు కదా.....!
- ఎక్కడో ఉన్నా నీకేం తెలుసు ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి
- గత మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉండి రాజన్న ఆలయానికి రూపాయి తీసుకురాని అసమర్థుడివి నీవు
- అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు లేదు
- మీ స్వంత పార్టీ నాయకులే నిన్ను ఏనాడో మర్చిపోయారు...
- ఇంకేందుకు నీకు అభివృద్ధిపై ఆరాటం
- మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబుపై డీసీసీ ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్ ఫైర్



**వేములవాడ, నేటిధాత్రి:**

వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు ఎప్పుడూ పూర్తి చేస్తారని, గత ప్రభుత్వ హాయంలో మంజూరైనా 155 కోట్ల రూపాయలను ఎప్పుడూ విడుదల చేస్తారని మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు ప్రశ్నించడం పట్ల కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల(డీసీసీ) జిల్లా ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రమేష్ బాబు వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. వేములవాడ ప్రజలతో తనకు కేవలం ఓట్ల బంధమే కాదు ప్రేగు బంధం ఉందని పెద్ద పెద్ద డైలాగ్ లు కొట్టిన రమేష్ రావు నేడు ఎక్కడ ఉన్నడంటూ ప్రశ్నించారు. ప్రేగు బంధం కాస్త చివరికి ప్లేన్(ఫ్లైట్) బంధమే అయ్యేనా...? నిజంగా పేగు బంధం విలువ తెలిస్తే నీవు జర్మనీ పోయేవాడివా...? అంటూ ఎద్దేవా చేశారు. తమ ప్రియతమ నాయకులు, వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారి నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గంతో పాటు రాజన్న ఆలయం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని, కానీ మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉండి రాజన్న ఆలయానికి గాని, నియోజకవర్గ అభివృద్ధికి గాని ఒక్క రూపాయి కూడా తేలేని అసమర్థ ఎమ్మెల్యేగా రమేష్ బాబు చరిత్రలో నిలిచాడని, అలాంటి వ్యక్తికి ఇక్కడి అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. ఆయనపై ఎంతో నమ్మకంతో ప్రజలు 3సార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజకవర్గ ప్రజలను, వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసి, గాలి మోటార్ ఎక్కి వెళ్లిన రమేష్ బాబు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఎక్కడో ఉండి వేములవాడ అభివృద్ధిపై మాట్లాడటం సరైంది కాదని, దమ్ముంటే ఇక్కడికి వచ్చి జరుగుతున్న అభివృద్ధిని చూడాలని హితవు పలికారు. గత ఏడాది కాలంగా నియోజకవర్గానికి దూరంగా ఉండి, కేవలం వాట్సప్ యూనివర్సిటీకే పరిమితమై సామాజిక మాధ్యమాల వేదికలుగా, అబద్ధాలు ప్రచారం చేస్తున్న రమేష్ బాబును తన సొంత పార్టీ నాయకులే పట్టించుకోవడం లేదని, ఆయన్ను ఏనాడో ఇక్కడి ప్రజలతో పాటు నాయకులు మర్చిపోయారని అలాంటి వ్యక్తి ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిపై విష ప్రచారం చేసేలా మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఇప్పటికైనా రమేష్ బాబు తన వైఖరిని మార్చుకొని ప్రజా ప్రభుత్వంపై బురదజల్లడం మానుకోవాలని హితబోధ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ అడ్డిక జైపాల్ రెడ్డితో పాటు వేములవాడ రూరల్ మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ వాహనాల నిర్వహణ బాధ్యతాయుతంగా ఉండాలి

- వాహనాల నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి
- జిల్లాలో పోలీస్ వాహనాల డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరిసిల్ల, (నేటిధాత్రి):**



రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం జిల్లాలోని పోలీస్ అధికారుల వాహనాల డ్రైవర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విధి నిర్వహణతో పాటించవలసిన అంశాలపై దిశ నిర్దేశం చేశారు. అనంతరం పోలీస్ వాహనాల డ్రైవర్ల సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన కంటి వైద్య పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించి వారితో పాటుగా కంటి పరీక్షలు చేపించుకున్న ఎస్పీ. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. అత్యవసర సమయాలలో పోలీసులు సంఘటనా స్థలాలకు త్వరగా వెళ్లే క్రమంలో డ్రైవర్ల బాధ్యత చాలా ముఖ్యమని అందుకే ప్రతి ఒక్కరి కంటి చూపు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలోని అన్ని పోలీస్ వాహనాల డ్రైవర్లకు ఎల్.వి ప్రసాద్ సిరిసిల్ల వారి సహకారంతో కంటి వైద్య పరీక్షలు చెపిస్తున్నామని తెలిపారు. వైద్య పరీక్షలలో లోపం ఉన్న వారికి అవసరమైన చికిత్స తీసుకునేలా సూచనలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తూ అందరికి ఆదర్శంగా ఉండాలని అదే సమయంలో పోలీస్ వాహనాన్ని చూస్తేనే పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్టను పెరిగే విధంగా వాహనాల నిర్వహణ ఉండాలని ఆయన అన్నారు.పోలీస్ ఉద్యోగం అత్యవసర




సేవలలో ముఖ్యమైనది కాబట్టి డ్రైవర్లంతా అధికారులు సూచించిన విధంగా సమయ పాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ముందుండాలని సూచించారు.డ్రైవర్లంతా వాహనాలలో ఇంజన్ ఆయిల్ మొదలుకొని, స్పేర్ పార్టులు, వాహనాన్ని శుభ్రంగా ఉంచుకోవడం, ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయించడం లాంటి విషయాలలో జాగ్రత్తలు పాటిస్తూ వాహనాన్ని సొంత వాహనంగా చూసుకోవాని అన్నారు. పోలీస్ స్టేషన్ల వారీగా ఉన్న వాహనాలను కండిషన్ లో ఉంచుతూ, నిర్వహణ సక్రమంగా ఉన్న వాహనాలను గుర్తించి సంబంధిత డ్రైవర్లకు ఎస్పీ అభినందించి ప్రసంశ పత్రాలు అందించారు. ఎస్పీ వెంట ఆర్.ఐ మాధుకర్, యాదగిరి, ఆర్.ఎస్.ఐ రాజు, సిబ్బంది ఉన్నారు,

## ఆరు గ్యారంటీలకు..నో గ్యారంటీ..!?

- గ్యారంటీల అమలుకు బడ్జెట్ లో భరోసా లేదు
- కొన్నింటి అమలు ప్రస్తావనే లేదు..అమలయ్యే వాటికి మొక్కుబడి నిధులు
- సర్పంచ్ ల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షులు చదువు అన్నారెడ్డి

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలును వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..నేడు ఆ స్కీములను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కనీసం బడ్జెట్ లోనైనా ఆ పథకాలకు భరోసా దక్కలేదని, ఆశించిన స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా ప్రజలను వంచిందని సర్పంచ్ ల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షులు చదువు అన్నారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో 13 హామీలు ఉన్నాయని, ప్రస్తుతం కేవలం నాలుగు మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని బూటకపు వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ..అధికారంలోకి వచ్చి 8 నెలల కాలం గడిచినప్పటికీ 6 గ్యారంటీల అమలుకు అతిగతి లేదన్నారు. బడ్జెట్ లో కొన్నింటికి నామమాత్రపు నిధులు కేటాయించి..బడ్జెట్ లో కొన్ని అంశాలను పేర్కొని..కొన్నింటి అమలు ఊసే లేకుండా చేశారని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో మహిళలకు సహాయం లేదని, రైతు భరోసాకు..భరోసా లేదని, ఇందిరమ్మ పథకం, యువ వికాసం, చేయూత లాంటి స్కీముల భవిష్యత్ ఏమిటో అర్థం కావడం లేదన్నారు. 6 గ్యారంటీలకు..నో గ్యారెంటీ స్పష్టంగా అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలతో ప్రజలను మోసగించి..ఓట్లను దండుకుందన్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడి..స్కీముల పేరిట నమ్మించి..మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదన్నారు.

## 7 వేల కోట్లు 2 వ విడత రైతు రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



**కొల్చారం (మెదక్), నేటిధాత్రి:**

రాష్ట్రంలోని రైతులకు 2 వ విడతగా 7 వేల కోట్లు రైతు రుణమాఫీ చేస్తున్న తెలంగాణ రైతు బాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2వ విడతలో రూ. లక్ష నుండి 1. 50 లక్షల మధ్య రుణాలు మాఫీ కానున్నాయని అన్నారు. దీంతో ఆరున్నర లక్షల మంది రైతులకు లబ్ధి చేరుతుందని తెలిపారు. తెలంగాణ రైతాంగానికి 2వ విడత రుణమాఫీ చేస్తున్న ఆర్థిక శాఖ మాత్యులు బట్టి విక్రమ్ గారికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారికి తెలంగాణ రైతన్నల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలోనే ప్రజా ప్రభుత్వానికి రైతులు అండగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు భాగ్యరాజ్ విజ్ఞప్తి చేశారు.

## తపాలా శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**రామడుగు, నేటిధాత్రి:**

డాక్ కమ్యూనిటీ డెవలప్ మెంట్ కార్యక్రమం (డిసిడిపి)లో భాగంగా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వివిధ రకాల పథకాలు, వాటి ఆవశ్యకతలపై అవగాహన సదస్సును కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నార్త్ డివిజన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ హాజరై మాట్లాడుతూ పోస్ట్ ఆఫీసులో ఉన్న పలు పథకాలైన ఆర్డి, ఎస్బి, ఎస్ఎస్వై, టిడి,ఎఫ్డి, ఆర్పిఎల్ఐ, పిఎల్ఐ గురించి వివరించారు. ఈసందర్భంగా కళ్లెం పురుషోత్తం ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులైన కళ్లెం రమకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ క్లెయిమ్ అందజేయడం జరిగినది. ఈకార్యక్రమంలో మెయిల్ ఓవర్సీస్ మల్లేశం ,శేఖర్ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఎడవెల్లి కరుణశ్రీ పాపిరెడ్డి, గోపాలరావుపేట బిపియం దాసరి అజయ్, ఎబిపియం శేఖర్ గౌడ్, పలు గ్రామాల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న కు అగ్గిపెట్టె లో ఇమిడే చీర బహుమానం




**వేములవాడ, నేటిధాత్రి:** సిరిసిల్ల చేనేత కార్మికులు నల్ల విజయ్ కుమార్ కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నల్ల విజయ్ కుమార్ అగ్గిపెట్టే లో ఇమిడే శాలువా మరియు చీర ను తాను స్వయంగా నేసి శ్రీ రాజరాజేశ్వర స్వామి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి బహుకరించుటకు ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి కి అందజేశారు. ఆలయ అర్చకులు నేత కార్మికులు నల్ల విజయ్ కుమార్ దంపతులకు ఆశీర్వదించారు. వీరి వెంట ఈఓ సిసి ఎడ్ల శివ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రామాయంపేట హరిజనవాడ లో "జనరల్ హెల్త్ చెకప్

**రామాయంపేట (మెదక్) నేటిధాత్రి:**

మెదక్ జిల్లా మొబైల్ టీం రామాయంపేట హరిజనవాడ లో జనరల్ హెల్త్ చెకప్ నిర్వహించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐరేని రవీందర్ గౌడ్ తెలియజేశారు. డాక్టర్ సిద్ధిరాములు విద్యార్థుల బరువు ఎత్తు నమోదు చేస్తూ విద్యార్థులలో ఎలాంటి అవలక్షణాలు ఉన్నాయా, ఆరోగ్యంగా ఉన్నారా? ఏ విధమైన అలవాట్లు ఉన్నాయి తెలుసుకొని, పిల్లలకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో, ఎలా పళ్ళు తోమాలో, ఎలా బట్టలు ధరించాలో చెప్తూ వినికిడి, చూపు పరీక్షలు చేసి కొంతమందికి విద్యార్థులకు డాక్టర్ వద్దకు వెళ్లి చూపించ వలసింది గా సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐరేని రవీందర్



గౌడ్, డాక్టర్ సిద్ధిరాములు డాక్టర్ సంతోషి, సిస్టర్ జయంతి మరియు పాఠశాల సిబ్బంది కవిత మమత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య కరపత్రం ఆవిష్కరణ



**భూపాలపల్లి, నేటిధాత్రి:**

భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగిందితెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకుడు దాసరి రమేష్ మాట్లాడుతూ ఆగష్టు 4వ తారీకు వరంగల్ లో కార్మిక వర్గ హక్కులకై కార్మిక చట్టాల సవరణ వ్యతిరేకంగా రాష్ట్ర సదస్సు నిర్వహించబడుతుంది. ఇట్టి సదస్సును కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆటో కార్మికులకు రమేష్ పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ రంగాలలో పని చేస్తున్నా ప్రతి కార్మికునికి కనీస వేతనం 26,000 రూ,, చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి ఇప్పుడు ఉన్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి. భూపాలపల్లి ఆటో స్టాండ్ యూనియన్ కార్యదర్శి ఎస్ రాజకుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి వాళ్ళని ఆదుకోవాలని ఇంకా మన దేశంలో 44 కోట్ల అసంఘటిత కార్మికులు తెలంగాణ లో కోటి 50 లక్షల మంది కార్మికుల కోసం అసంఘటిత రంగాన్ని సమగ్రమైన చట్టం తీసుకురావాలని ఆగష్టు 4వ తారీకు జరిగే సదస్సును విజయవంతం చేయాలనీ కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది అసంఘటిత కార్మిక సంఘం భూపాలపల్లి జిల్లా కార్యదర్శి అయితే బాపు మాట్లాడుతూ నిరుపేదలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ పచేస్తున్న సెక్యూరిటీ గార్డ్, శనిటేషన్, పేషంట్ కేర్ ఉద్యోగులను తక్షణమే పర్మినెంట్ చేయ్యాలి. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ కార్మికులు ఎం మల్లేష్ శ్రావణ్ రాజకుమార్ కృష్ణ రవితేజ శ్రీకాంత్ స్వామి చాంద్ పాషా లక్ష్మణ్ పాల్గొన్నారు

## పునరావాస కేంద్రాలలో భోజన వసతి గురించి అడిగి తెలుసుకున్న భద్రాచలం మండల కాంగ్రెస్ మహిళ నాయకురాలు

**భద్రాచలం, నేటిధాత్రి:**



ఈరోజు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు చర్ల రోడ్ నన్నపనేని స్కూల్ నందు పునరావస కేంద్రాన్ని పర్యవేక్షించిన భద్రాచలం మండల కాంగ్రెస్ మహిళ నాయకురాలు. భోజనం వసతి గురించి అడిగి తెలుసుకున్నారు. పునరావాస నిర్వాసితులకు మాట్లాడి వారికి స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల మహిళ నాయకురాలు పిట్టల లక్ష్మీకాంతం, కేతినేని లలిత, మానే కమల, ఓగ్గే అనురాధ, దుర్గ తదితరులు పాల్గొన్నారు

## నూతన అంబేద్కర్ భవనం నిర్మించాలని సింగరేణి జిఎం కు వినతి

- అభివృద్ధికి నోచుకోని ఎస్టిపిపి బాధిత గ్రామం పెగడపల్లి
- సిఎస్ఆర్ నిధులన్నీ ఏమైపోతున్నాయ్

**జైపూర్, నేటిధాత్రి:**



మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి డస్ట్ అలవెన్స్ సిఎస్ఆర్ నిధులు విడుదల అవుతున్న ఏ మాత్రం అభివృద్ధికి గ్రామం నోచుకోలేదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవా సమితి అధ్యక్షులు గంగాధరి మల్లేష్ అన్నారు.మంగళవారం రోజున సభ్యులతో కలిసి జైపూర్ మండలంలోని సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ జిఎం కొండారెడ్డి శ్రీనివాస్ తో పాటు డిజిఎం ఆజాదుల్లా ఖాన్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ గ్రామానికి ఎన్నో నిధులు విడుదల అవుతున్న పెగడపల్లి మాత్రం అభివృద్ధి దిశలో లేదని కనీసం గ్రామంలో అంబేద్కర్ భవనం లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. దానితోపాటు సింగరేణి స్కూలు, ఆట స్థలాలు, హాస్పిటల్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.పెగడపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బస్ షెల్టర్ తో పాటు అంబేద్కర్ భవనం నిర్మించాలని పేర్కొన్నారు. పవర్ ప్లాంట్ ఎఫెక్ట్ గ్రామాలలో విద్యార్థులకు సింగరేణి స్కూల్ ఆట స్థలాలు హాస్పటల్ ను నిర్మించాలని కోరారు. పెగడపల్లి అభివృద్ధి చెందాలని సింగరేణి నిధులు గ్రామానికి విడుదల చేసిన ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని ప్రతి సంవత్సరానికి ఎన్ని నిధులు విడుదల అవుతుందో దానికి సంబంధించిన పూర్తి ఆధారాలు ప్రజలకు త్వరలోనే తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు గంగాధరి మధు, ఎనగందుల రవి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు కౌన్సిలర్ చైతన్య చౌహాన్

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**



మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణ కేంద్రంలోని 9 వార్డు జయప్రకాష్ నగర్ ప్రాథమిక పాఠశాలలో కౌన్సిలర్ చైతన్య చౌహాన్ ఆధ్వర్యంలో చిన్నారులకు వాలంటరీ డే సందర్భంగా పండ్లు మధ్యాహ్న భోజనంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైతన్య చౌహాన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చేటట్లు చూడాలని టీచర్లకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న తమ దృష్టికి తేవాలని కోరారు. ఒక చిన్న చెట్టును కర్ర సహాయంతో పైకి ఎలా ఎదుగుతుందో నేటి విద్యార్థులకు ఉపాధ్యాయుల సహాయం కూడా అంతే అవసరమని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని వారికి బోధించే విద్యాబుద్ధులు ఉపాధ్యాయుల పేర్లను చిరస్థాయిలో నిలిచే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ నగర్ కాలనీవాసులు పత్తి కృష్ణయ్య,చికూరి శేఖర్,చికూరి వెంకటేష్,చికూరి వినోద్, మరియు వార్డు సభ్యులు శేఖర్, వినోద్ కుమార్, మరియు పాఠశాల టీచర్ చంద్రకళ, పాల్గొనడం జరిగింది

# బీఆర్ఎస్ హయాంలో ఎస్టీలకు దక్కని న్యాయం

- తన తండ్రి పోడు రైతు కావడంతో చట్టబద్దంగా భూ పట్టా
- అసెంబ్లీలో విమర్శలకు సీతక్క ఘాటు సమాధానం

హైదరాబాద్,నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూముల చట్టాల ద్వారా ఎస్టీలకు 2006లో లబ్ది చేకూర్చిందని మంత్రి సీతక్క తెలిపారు. తన తండ్రి పోడు రైతని, ఏళ్లుగా పోడు చేసుకుంటూ బతుకుతున్నడని, నేటికీ కొండలు, గట్టల్లోకి వెళ్లి కాయకష్టం చేస్తున్నారని అన్నారు. ఈ క్రమం లోనే చటబద్దంగా తనతం డ్రికి పోడు పట్టా లభించిందే తప్ప..నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా కావడం వల్ల కాదని అన్నారు. దీనిపై ప్రభాష్యాలు చెప్పేవారు, గిరిజనులను అవమానించడమే అవుతుందన్నారు.
శాసనసభలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆమె మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస నేతలు ఎస్టీలకు ఏమీ చేయలేదని విమర్శించారు. పదేళ్ల పాలనలో



ఎస్టీలకు ఎన్ని ఉద్యోగాలిచ్చారో... ఎంత మందికి ఇళ్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బడ్జెట్‌లో అందరికీ న్యాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. భారాస పాలనలో ఎస్టీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని సీతక్క విమర్శించారు. సీతక్క తల్లిదండ్రుల పోడుభూములపై సభలో భారాస ఎమ్మెల్యే ప్రశ్నించగా ఆమె స్పందించారు. చట్టప్రకారమే వారికి పోడుభూముల హక్కు వచ్చిందన్నారు. ఈరోజు కూడా తన తండ్రి అడవిలో పని చేసుకుంటున్నారని చెప్పారు. అడవిని ఆధారంగా చేసుకుని బతికే కుటుంబాలు తమవని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో మంది ప్రజాప్రతినిధులు రైతుబంధు తీసుకుంటున్నారని చెప్పారు. కానీ తాను ఒక ఆదివాసీ అయినందుకే తన తల్లిదండ్రుల పోడుభూముల హక్కులపై భారాస నేతలు పదేపదే ప్రశ్నిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి చిల్లర విమర్శలు తగవని అన్నారు.



# అసెంబ్లీని ముట్టడించిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

## అరెస్టు చేసిన పోలీసులు

హైదరాబాద్,నేటిధాత్రి:
రాష్ట్రంలోని విద్యాశాఖలో సమగ్ర శిక్ష అభియాన్ పథకంలో పనిచేస్తున్న దాదాపు 19 వేల మంది మినిమమ్ టైమ్ స్కేల్ (ఎంటీఎస్) ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అసెంబ్లీని ముట్టడించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వారిని పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు తక్షణమే మినిమం టైం స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.
ఎన్నికల ముందు వరంగల్ వేదికగా తమకు న్యాయం చేస్తామని, బేసిక్ పే అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఇంతవరకు హామీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు మల్లేశం మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసే దాకా ప్రభుత్వంపై నిరసన తెలుపుతామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ద్వంద్వ వైఖరిని ఎక్కడికక్కడ ఎండగడుతామని స్పష్టం చేశారు.

# మేం తప్పకుండా సహకరిస్తాం

## వచ్చే సెషన్ 20 రోజులు నిర్వహించాలి : కేటీఆర్

హైదరాబాద్ ,నేటిధాత్రి:
సోమవారం ఉదయం 10 గంటలకు శాసనసభ ప్రారంభం కాగా, మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు సభ కొనసాగిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కీలక సూచన చేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ అనుమతితో కేటీఆర్ ఈ సూచన చేశారు. ఒకే రోజు 19 పద్దులపై చర్చ జరిపి అప్రూవ్ చేసుకోవాలనే ఉద్దేశంతో మంగళవారం తెల్లవారు జామున 3 గంటల వరకు సభను నడిపారు. సుదీర్ఘ ప్రసంగాలు చేయొద్దన్న శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రతిపాదనను అంగీకరిస్తున్నాము.



కానీ ఈ సభలో 57 మంది కొత్త సభ్యులు ఉన్నారు.. వారందరూ మాట్లాడాలని అనుకుంటున్నారు. ఇలా రోజుకు 19 పద్దులపై చర్చ పెట్టకుండా.. రోజుకు 2 లేదా 3 పద్దులపైన చర్చ పెట్టాలని కోరుతున్నాం. రేపు ద్రవ్య వినిమయ బిల్లు పెడుతున్నారు. ఈ సమావేశాలు అయిపోయాయి. కానీ వచ్చే అసెంబ్లీ, బడ్జెట్ సమావేశాల్లో రోజుకు 19 పద్దులు పెట్టకుండా, 2 లేదా 3 పద్దులపై సావధానంగా చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలి. మంత్రులు కూడా సుదీర్ఘ వివరణ ఇచ్చే అవకాశం ఉంటుంది. వచ్చే సెషన్‌ను అవసరమైతే 20 రోజులు పెట్టాలి. మా వైపు నుంచి తప్పకుండా కో ఆపరేషన్ చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

## అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఫైర్

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. కానీ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మండిపడ్డారు. శాసనసభలో బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా అనిల్ జాదవ్ మాట్లాడారు.
ప్రస్తుత ప్రభుత్వంలో మా సమస్యలు ఎవరి దగ్గర చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. ఎస్సీ, ఎస్టీ శాఖలకు మంత్రి లేకపోవడం.. వారి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి రాష్ట్ర ప్రజలకు అర్థమైతుంది. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చింది. కానీ వాటి అమలుకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. 40 వేల దళిత కుటుంబాలకు 10 లక్షల చొప్పున కేసీఆర్ ఆర్థిక సాయం అందించాం. కాంగ్రెస్ పార్టీ దళితబంధు కింద 12 లక్షలు అందిస్తామని చెప్పి బడ్జెట్‌లో కేటాయింపులు చేయకుండా మోసం చేసింది. విద్యా జ్యోతి పథకం పేరుతో 10 పాసైన విద్యార్థులకు 10 వేలు, 12 పాసైన విద్యార్థులకు 15 వేలు, డిగ్రీ పాసైన విద్యార్థులకు 25 వేలు, పీజీ పాసైన విద్యార్థులకు రూ. లక్ష, పీహెచ్‌డీ పాసైన విద్యార్థులకు రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పి కేటాయింపులు చేయలేదు. ఈ పథకాలను ఏ విధంగా అమలు చేస్తారో చెప్పాలి. 15 ఏండ్లు నిండిన విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్నారు. వాటికి కేటాయింపులు లేవు అని అనిల్ జాదవ్ తెలిపారు.
ఎస్టీలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. వాటి ఊసే లేదు. కార్పొరేషన్లకు 25 లక్షల చొప్పున నిధులు ఇస్తామన్నారు. కానీ నిధులు కేటాయించలేదు. ఐటీడీఏ కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు



చేస్తామన్నారు. ఆడపిల్ల పెళ్లి చేయాలంటే గిరిజన ఆదివాసీ బిడ్డలకు ఎంతో కష్టమని చెప్పి కల్యాణలక్ష్మి కింద లక్ష కట్నం అందించి కేసీఆర్ ఆదుకున్నారు. ఈ పథకానికి అదనంగా తులం బంగారం ఇస్తామని అధికారంలోకి వచ్చి 8 నెలలైనా అమలు చేయలేదు అని అనిల్ జాదవ్ గుర్తు చేశారు.
అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే కుల గుణన చేసి మైనార్టీలకు కూడా సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. మైనార్టీ బడ్జెట్ 4 వేల కోట్లకు పెంచి సబ్ ప్లాన్ అమలు చేస్తామని చెప్పారు. కానీ 2258 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు బడ్జెట్‌లో. మైనార్టీల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అని ఆయన పేర్కొన్నారు.
జూన్ 2న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పారు. కానీ అతిగతీ లేదు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రస్తావన లేదు. గ్రూప్-1లో 1:100 నిష్పత్తిలో పిలుస్తామన్నారు. గ్రూప్- 2లో 2 వేలు, గ్రూప్- 3లో 3 వేల పోస్టులు పెంచుతామన్నారు. కానీ అమలు చేయడం లేదు. ఉద్యోగాల్లో కేసీఆర్ 95 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. ఎస్టీ రిజర్వేషన్లు కూడా కేసీఆర్ పెంచారు. స్పోర్ట్స్ స్కూల్స్‌లో స్టాఫ్ కొరతను అధిగమించేలా చర్యలు తీసుకోవాలి. అన్ని గురుకులాలు, మోడల్స్ స్కూల్స్‌లో అదనపు గదులను నిర్మాణం చేయాలి అని ప్రభుత్వాన్ని అనిల్ జాదవ్ కోరారు.

# తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్

## హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ మదన్ బి లోకూర్ నియామకం

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియమితులయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన హైకోర్టు సీజేగా, ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త చైర్మన్‌ను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఇంతకు ముందు కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి వ్యవహరించారు. అయితే సుప్రీం కోర్టు సూచనలతో ఆయన రాజీనామా చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలుకు... యాదాద్రి, భద్రాద్రి సబ్‌క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై విచారణ చేయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. చైర్మన్‌గా జస్టిస్



ఎల్.నరసింహారెడ్డిని నియమించారు. విచారణ జరుగుతున్న సమయంలో.. కమిషన్ ఏర్పాటు, దాని చైర్మన్ నిష్పాక్షికతను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. కమిషన్ చైర్మన్‌ను మార్చాలని ఆదేశించింది. అదే సమయంలో విచారణ కమిషన్ ఏర్పాటు నోటిఫికేషన్‌ను సైతం కొట్టేయాలన్న కేసీఆర్ వినతిని పరిగణనలోకి తీసుకోలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో కమిషన్ చైర్మన్ పదవి నుంచి వైదొలగుతున్నట్లు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తన రాజీనామా లేఖను న్యాయవాది ద్వారా సుప్రీంకోర్టుకు సమర్పించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త చైర్మన్‌ను నియమిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నూతన చైర్మన్‌ను నియమించింది.




# శ్రీశైలం జలాశయానికి భారీగా వరద.. ఏడుగేట్లు ఎత్తివేత..

శ్రీశైలం,నేటిధాత్రి:
ఎగువ నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం కొనసాగుతున్నది. దాంతో అధికారులు ఏడుగేట్లు ఎత్తి 1.86లక్షల క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం డ్యామ్‌కు 4.02లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా.. అవుట్ ఫ్లో 2.50లక్షల క్యూసెక్కులుగా ఉన్నది. డ్యామ్ గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 883.50 అడుగులు ఉన్నది. జలాశయం గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నిల్వ 207.41 టీఎంసీలు ఉన్నది.
కుడి, ఎడమగట్లలోని జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. ఎగువ నుంచి మరింత వరద కొనసాగితే మరిన్ని గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు డ్యామ్‌కు వస్తున్న వరదను పరిశీలిస్తున్నారు. మరో వైపు శ్రీశైలం జలాశయం డ్యామ్ గేట్లు ఎత్తివేయడంతో శ్రీశైలం రహదారులన్నీ పర్యాటకులతో సందడిగా మారాయి. హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు శ్రీశైలం బాటపడుతున్నారు.

# తెలంగాణ గవర్నర్‌గా నేడు జిష్ణుదేవ్ వర్మ ప్రమాణస్వీకారం

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ గర్నవర్‌గా నియామకమైన జిష్ణుదేవ్ వర్మ బుధవారం పదవీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 5.03 గంటలకు ఆయన గవర్నర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్లు రాజ్‌భవన్ పేర్కొంది. రెండురోజుల కిందట కేంద్ర ప్రభుత్వం 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. జిష్ణుదేవ్ వర్మ 2018 నుంచి 2023 వరకూ త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పని చేశారు. 1957 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున జిష్ణుదేవ్ వర్మ జన్మించారు. అంతేకాదు గతంలో బాడ్మింటన్ అసోషియేషన్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా



సేవలందించారు. ఈయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన కాగా.. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పార్టీలో 1990లో చేరారు. ఆయన అప్పటి నుంచి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. త్రిపుర ప్రభుత్వంలో ఆయన మంత్రిగా విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు.

# వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి

## అన్ని రాయితీలు వారికి ఇవ్వాలి: కూనంనేని

హైదరాబాద్,నేటిధాత్రి:
వ్యవసాయానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.72 వేల కోట్లు కేటాయించడం సంతోషంగా ఉందని కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు అన్నారు. రైతులు పండించే పంటపై ఆధారపడే ప్రతి ఒక్కరూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. నిరాదరణకు గురై అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా భావించాలని, పరిశ్రమలకు ఇచ్చే రాయితీలను వ్యవసాయ రంగానికి ఇవ్వాలని కోరారు. నీటిపారుదల శాఖకు రూ.వేల కోట్లు ఖర్చుపెడుతున్నా.. రైతులకు నీరు అందడం లేదన్నారు. ప్రతి ఎకరాకు నీళ్లు వచ్చే విధంగా శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా 158 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.



పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్‌కు రైస్ మిల్లర్లు రూ.53 వేల కోట్లు బకాయిలు ఉన్నట్లు చెప్పిన సంబంధిత శాఖ మంత్రి, రూ 3 వేల కోట్లు రికవరీ చేస్తున్నామని అంటున్నారని సిర్పూర్ భాజపా ఎమ్మెల్యే హరీశ్‌బాబు అన్నారు. ఈ అంకెల గాడరీ మధ్య మతలబు ఏంటో అర్థం కావడం లేదన్నారు. దక్షిణ తెలంగాణలోని ప్రాజెక్టులపై ఉన్న శ్రద్ధ ఉత్తరతెలంగాణ మీద కూడా చూపాలని డిమాండ్ చేశారు. వార్ధా లేదా తుమ్మిడిహట్టీ వద్ద ప్రాజెక్టును నిర్మించవచ్చని, దీనికి కేంద్రం కూడా సహకరిస్తుందని చెప్పారు. అవసరమైతే 8 మంది భాజపా ఎమ్మెల్యేలంతా వచ్చి ఒప్పిస్తామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై కక్ష కట్టారని, జిల్లాకు నిధులు కేటాయించని పక్షంలో మహారాష్ట్రలో కలపాలని హరీశ్‌బాబు డిమాండ్ చేశారు.

# చిత్తశుద్ధితో హామీల అమలుకు కాంగ్రెస్ కృషి !

నేటిధాత్రి డెస్క్:
కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నది. పక్షం రోజుల్లో రెండు విడుతల రుణమాఫీ చేపట్టింది. అలాగే అసెంబ్లీలో ప్రజాస్వామ్యయుతంగా చర్చలు సాగుతున్నాయి. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఏనాడూ చర్చ జరిగిన సందర్భం లేదు. ఎమ్మెల్యేలు మాట్లాడుతుండగానే మైక్ కట్ అయ్యేది. వారికి మాట్లాడే అవకాశం ఉండేది కాదు. నాలుగైదు రోజులు అసెంబ్లీ జరిపి మమ అనిపించేవారు. పద్దులను మమ అనిపించేవారు. మాట్లాడే వారికి ఛాన్స్ వచ్చేది కాదు. సస్పెండ్ చేసి బయటకు పంపేవారు. పూర్తిగా సభనుంచి బహిష్కరించి, ఇద్దరు ఎమ్మెల్యేలను అనర్హులను చేసిన ఘనత కూడా బిఆర్ఎస్ ప్రభుతత్వం దక్కించుకుంది. కానీ ఇప్పుడు అసెంబ్లీ జరుగుతున్న తీరు చూస్తుంటే మళ్లీ పాతరోజులు గుర్తుకు వస్తున్నాయి. తప్పులు చేసి, అప్పులు చేసి, జనాలకు కుచ్చుటోపీ పెట్టిన నాటి బిఆర్ఎస్ నేతలు కూడా స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు. ఏడు నెలల ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇదంతా కాంగ్రెస్ ఇచ్చిన స్వేచ్ఛగానే చూడాలి. ఓ వైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగానే రెండో విడత రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి అమలు చేసింది. భారీ కార్యక్రమం ఏర్పాటు చేసి తమ లక్ష్యశుద్దిని, చిత్తవుద్దిని చాటుకుంది. గత ఎనిమిది నెలలుగా ప్రభుత్వాన్ని గాడిలో పెట్టుకుంటూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలపై శ్వేతపత్రాలను విడుదల చేస్తూ..హామీలను అమలు చేస్తూ సాగుతోంది. ఒక్కో హామీని నెరవేర్చుకుంటూ కాంగ్రెస్ తన ప్రధాన హామీలకు గ్యారెంటీ ఇస్తోంది. కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ వస్తోందని ప్రజలు కూడా చర్చించుకుంటున్నారు. ఒక్కో హామీని నెరవేర్చే క్రమంలో అత్యంత ముఖ్యమైన రుణమాఫీలో లక్షన్నర రుణమాఫీని ఎట్టకేలకు మంగళవారం అమలు చేశారు. అలాగే 2లక్షల రుణాలను కూడా పంద్రాగస్ట్ లోగా పూర్తి చేయాలన్న సంకల్పాన్ని ప్రకటించింది. మిగతా హామీలకు కూడా గ్యారెంటీ ఇస్తున్నారు. కాంగ్రెస్ అంటే కుమ్ములాటలు అన్న గత చరిత్రను కాలరాస్తూ సమిష్టిగా ముందుకు సాగుతున్నారు. అభివృద్ధి సంక్షేమం తమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇందులో రైతురణమాఫీ కీలక అడుగుగా భావించాలి. లక్ష వరకు రుణాలను మాఫీ చేసిన రెండు వారాల్లో లక్షన్నర హామీని కూడా మంగళవారం అమలు చేశారు. ఈ క్రమంలో రైతన్నల ఖాతాల్లో మాఫీ నగదు జమ కానుంది. ఇకపోతే రుణమాఫీకి స్పష్టమైన విధానాలు ప్రకటించారు. రతుభరోసా విషయంలో కూడా స్పష్టమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. రైతురుణ మాఫీ విషయంలో ఇచ్చిన హామీని నిలబెట్టు కుంటున్న సిఎంగా రేవంత్ ముందుంటారు. అందులోనూ అర్హులకే రుణమాఫీ ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయం.కెసిఆర్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన రుణమాఫీ హామీ సక్రమంగా నెరవేరలేదు. పదేళ్ల పాటు డొల్ల మాటలతో, మసిపూసి మారేడుకాయ చేశారు. అయినా ఒక్కో అవినీతి బయటపడుతున్న కొద్దీ కాంగ్రెస్‌పై ఎదురు దాడితో తమ అవినీతి, అక్రమాలను, బంధుప్రీతిని కప్పిపుచ్చుకునే




ప్రయత్నాల్లో ఉన్నారు. అసెంబ్లీ వేదికగా వారు చేస్తున్న ప్రసంగాలే ఇందుకు నిదర్శనం. విద్యుత్ కొనుగోళ్లు, ఫోన్ ట్యాపింగ్, జీఎస్టీ స్కామ్ తదితర స్కామ్‌లు బయటపడుతున్నా నోరు మెదపకుండా ఎదురుదాడి చేస్తున్నారు. ఇలా ఎదురుదాడి చేసేందుకు అసంబ్లీలో అవకాశం కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీతదేనని చెప్పాలి. ఏపని చేసినా విమర్శలు చేయడమే పనిగా బిఆర్ఎస్ నేతలు పెట్టుకున్నారు. ఈ నెల 18న రూ.లక్ష లోపు తొలుత రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసారు. ఇప్పుడు 30వ తేదీన లక్షన్నర రుణమాఫీని అమలు చేశారు. రెండోదశ రుణమాఫీ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాల ను విడుదల చేసింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకోకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మొత్తంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పక్కాగా కార్యాచరణతో ముందుకు సాగుతున్న వేళ బిఆర్ఎస్, బిజెపిలు సన్నాయి నొక్కులు నొక్కుతూనే ఉన్నారు. గత పదేళ్లలో ఏమీ చేయలేని బిఆర్ఎస్ నేతలు, కేంద్రంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని బిజెపి నేతలు ఇక్కడ మాత్రం విర్శలు చేసి పబ్బం గడుపు కోవాలని చూస్తున్నారు. అదేపనిగా తప్పుడు ప్రచారాంతో పక్కదారి పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. లేదు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా మంగళవారం సాయంత్రంలోపు రైతులరుణ ఖాతాల్లో రూ.లక్షన్నర వరకు డబ్బులు జమ కానున్నాయి. ఈ మేరకు బ్యాంకర్లకు ఆదేశాలు వెళ్లాయి. ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీకి ప్రభుత్వం అడుగులు వేసింది. మొత్తం 31వేల కోట్ల రుమాఫీని పూర్త ఇచేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకం ఆధారంగానే రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. ప్రభుత్వం విడుదల చేసే నిధులను రైతు రుణమాఫీకే వాడాలి. వ్యక్తిగత, ఇతర రుణాల మాఫీకి వినియోగించవద్దని సూచనలు ఇచ్చారు. మొత్తంగా అసెంబ్లీలో ప్రజాస్వామ్యం నిలిచింది. రైతులకు ఇచ్చిన రుణ మాఫీ హామీ అమలు జరిగింది. 500 కే సిలిండర్ ఇస్తున్నారు. 200కే విద్యుత్ ఇస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు కూడా శ్రీకారం చుట్టారు. అవికూడా త్వరలోనే పట్టాలకు ఎక్కనున్నాయి. ఇందుకు కాంగ్రెస్ పార్టీని అభినందించాల్సిందే. అన్నింటికి మించి పారదర్శకంగా పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి బృందాన్ని అభినందించాల్సిందే.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999